వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 10 సెప్టెంబర్ 2023

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజాభిషేకాలు



**గోపవరం,సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

మండలంలోని వల్లెరవారిపల్లెకు సమీపంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామికి నిజ శ్రావణ మాసం చివరి శనివారం తెల్లవారుజాము నుంచి ప్రత్యేక పూజాభిషేకాలను నిర్వహించారు. అరటి పండ్ల అలంకరణలో ఉన్న లక్ష్మీనరసింహ స్వామిని కన్నుల పండుగగా భక్తులు దర్శించుకొన్నారు. ఈ ఆలయంలో వెలసిన శ్రీ నరసింహ స్వామిని దరి శ్ంచుకొంటున్న వారి సమస్యలు వెంటనే పరి స్కారం అవుతున్నాం, ఆలయ పూజారి పెంచలయ్య అందించే సేవల పట్లా ప్రజలు ఆనందోత్సాహాలను వ్యక్తం చేస్తోన్నారు. స్వామి కార్యక్రమం వీడియో ద్వారా సుదూర ప్రాంతాలకు ప్రసారం అయింది. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలను పంపిణీ చేసారు. బద్వేలు నివాసి సింగసాని విజయకుమార్ ధర్మపత్ని సరస్వతిల ఆర్థిక సహకారంతో ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం జరిగింది, గ్రహ దోషాలకు గురైన వారికోసం ప్రత్యేక పూజలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆగ్రామ పెద్దలు, స్ధానికేతరులు పాల్గొన్నారు. ప్రతివారం నరసింహ స్వామికి నిర్వహించే ఈ ప్రత్యేక పూజల వల్ల ఎంతో మంది భక్తులు చీడపీడలనుంచి విముక్త పొందుతున్నారు.



## చంద్రబాబును అరెస్టు చేయడం దారుణం

టిడిపి సీనియర్ నేత పోలిసుబ్బారెడ్డి

వార్త 2లో

# రాజీ మార్గమే రాజమార్గం

## - కేసుల పరిష్కారం కోసమే లోక్‌అదాలత్





**కడప లీగల్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:**

న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను రాజీ పూర్వకంగా పరిష్కరించుకోవడం రాజమార్గం లాంటిదని జిల్లా ఇన్‌ఛార్జి ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా సంస్థ ఛైర్మన్ శ్రీమతి జి.గీత అన్నారు. కడప కోర్టు ఆవరణలో ఉన్న న్యాయ సేవా సదన్‌లో శనివారం లోక్ అదాలత్ కార్యక్రమానికి ఆమె లాంచనంగా కేసులు పరిష్కరించడం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ న్యాయ స్థానంలో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవడంతో సమయం సద్వినియోగం చేసుకున్నవారమవుతామన్నారు. లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకుంటే కక్షిదారుల మధ్య స్నేహపూర్వకమైన రాజీ జరుగుతుందన్నారు. కక్షిదారుల మధ్య వైషమ్యాలు, కక్షలు లేకుండా సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకున్న కేసులకు ఎలాంటి కోర్టు ఫీజు చెల్లించనవసరం లేదన్నారు. ఒక వేళ కోర్టు ఫీజు చెల్లించి ఉంటే లోక్ అదాలత్‌లో రాజీ అయిన కేసులకు వెనుదిరిగి చెల్లిస్తారన్నారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించుకుంటే ఆయా కేసులకు అప్పీల్ ఉండదన్నారు. అలాగే రోడ్డు ప్రమాద కేసులో బాధితురాలి కుటుంబానికి ఏక మొత్తంలో రూ.60లక్షలు చెక్కును అందజేశారు. చోలమాండలం ఇన్సూరెన్స్ తరుపు న్యాయవాది జి.ఎస్.మూర్తి ఆయా కంపెనీ ప్రతినిధులు పిటీషనర్ న్యాయవాది సంపత్‌కుమార్ రాజీ పూర్వకంగా రూ.60లక్షలు బాధితురాలి కుటుంబానికి అందజేశారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోర్టులో రోడ్డు ప్రమాద నష్టపరిహారం కేసులో శ్రీదేవి తన భర్త కృష్ణకుమార్ రోడ్డు ప్రమాదంలో మృతుకి కారణమైన వాహనంపైన రూ.75లక్షలు నష్టపరిహారం చెల్లించాలంటూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోర్టులో దాఖలు చేశారు. ఈ మేరకు కేసు నంబర్ 458/2019 ఇన్సూరెన్స్ తరుపు న్యాయవాది జీఎస్ మూర్తి పిటీషనర్ తరుపు న్యాయవాది సంపత్‌కుమార్‌లు ఇరువురు పలు దఫాలుగా ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులతో చర్చించి ఈ మేరకు బాధిత శ్రీదేవి కుటుంబానికి రూ.60లక్షలు ఏకమొత్తంలో చెల్లిస్తామని అంగీకరించారు. ఈ అంగీకారం మేరకు జిల్లా ఇన్‌ఛార్జి ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ శ్రీమతి గీత సెక్రటరీ ప్రదీప్‌కుమార్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి రూ.60లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు సంతోషం వ్యక్తం చేసి నష్టపరిహారం రావడానికి కృషిన వారికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న న్యాస్థానాల్లో శనివారం జరుగుతున్న లోక్ అదాలత్ కార్యక్రమానికి బెంచీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో సాయంత్రం 5 వరకు కేసులు పరిష్కరించడంలో న్యాయమూర్తులు, లోక్ అదాలత్ సభ్యులు ఉంటారన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం బార్ ప్రెసిడెంట్ జీవీ రాఘవరెడ్డి మాట్లాడుతూ లోక్‌అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించుకుంటే కక్షిదారులు కోర్టు చుట్టూ తిరిగే అవకాశం ఉండకపోవచ్చు న్నారు. కేసులు పెండింగ్ ఉన్న కక్షిదారులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరిం చుకోవచ్చని ఆయన తెలిపారు. అనంతరం చోలమండలం జనరల్ ఇన్సూరెన్స్ న్యాయవాది జీఎస్ మూర్తి మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా రోడ్డు ప్రమాదం కేసులు, భార్యభర్తల కేసులు, బ్యాంక్ కేసులు, పోలీసు, రెవెన్యూ, ఎక్సైజ్ కేసులన్నీ కూడా రాజీ పూర్వకంగా పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ లోక్ అదాలత్ కక్షిదారులకు ఒక సువర్ణ అవకాశంగా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. లోక్ అదాలత్‌లో వివిధ కేసులతో పాటు సివిల్ కేసులలో కూడా కక్షిదారుల మధ్య రాజీపూర్వకమైన విధంగా కేసులు పరిష్కరించు కునేందుకు ప్రతిఒక్క కక్షిదారుడు న్యాయమూర్తులకు సహాయ సహకారాలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కోర్టుల న్యాయమూర్తులు, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్లు, పిటీషనర్ న్యాయవాదులు, ఇన్సూరెన్స్ న్యాయవాదులు, కక్షిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జగన్ వ్యక్తిగత కక్షతోనే చంద్రబాబు అరెస్టు

### - ఒక్కరోజైనా జైలులో ఉంచాలనే అర్ధరాత్రి అరెస్టు

### - నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి



**సింహాద్రిపురం, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి చీకటి రోజులు వచ్చాయని, సీఎం జగన్ తన వ్యక్తిగత కక్షతోనే తెదేపా అధినేత చంద్రబాబునాయుడును అరెస్టు చేయించారని, ఇది అప్రజాస్వామిక చర్య అని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథెడ్డి (బీటెక్ రవి) అన్నారు. చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో పోలీసులు బీటెక్ రవిని హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి అక్రమాస్తుల కేసులో జైలులో ఉండి చిప్పకూడు తిన్నారని అంటుండడంతో చంద్రబాబునాయుడును కూడా ఒక్కరోజైనా జైల్లో పెట్టాలని కక్షతోనే శుక్రవారం అర్ధరాత్రి ప్రజల్లో ఉన్న వ్యక్తిపై సీఐడీ ద్వారా అరెస్టు చేయించడం జరిగిందన్నారు. మాజీ సీఎం చంద్రబాబునాయుడు 1975 నుంచి ఎమ్మెల్యే స్థాయి నుండి ముఖ్యమంత్రిగా ఎదిగారని, కానీ ఎప్పుడు కూడా అవినీతికి పాల్పడినట్లు లేదన్నారు. 14ఏళ్ల ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు ప్రజల్లో ఉండగా అరెస్టు చేయడంలో మతలబు ఏమిటో అందరికీ అర్థమవుతోందన్నారు. గతంలో సీఎం జగన్ తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కూడా చంద్రబాబునాయుడుపై 26కేసులు నమోదు చేశారని, కానీ ఏ ఒక్క కేసు కూడా నిలబడలేదన్నారు. కేవలం అక్రమ కేసులని కోర్టులు కూడా తేల్చాయన్నారు. ఇప్పుడు కూడా మిగతా రోజుల్లో అరెస్టు చేస్తే కోర్టుకు వెళ్తారని, అదే శుక్రవారం రాత్రి అరెస్టు చేస్తే శని, ఆదివారం కోర్టుకు సెలవులు ఉంటాయని, అప్పుడు ఒక్కరోజైనా సబ్‌జైలులో ఉంచొచ్చు అన్న ఒక కుటిల బుద్ధితోనే ఇలా అక్రమంగా అరెస్టు చేశారని ఆయన అన్నారు. తెదేపా కార్యకర్తలు సంయమనం పాటించి శాంతియుతంగా నిరసనలు చేపడతాం తప్ప ప్రజలకు నష్టం కలిగే విధానాలు చేపట్టమని తెలిపారు. 2017లో స్కిల్ డెవలప్‌మెంట్‌లో అవినీతికి పాల్పడ్డారని చెబుతున్న పోలీసులు ఈ నాలుగేళ్లు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు చేసిన తప్పేమిటో అరెస్టులో చూపించకుండా కేవలం సెక్షన్లతో అరెస్టు చేయడం చూస్తే ఇది రాజకీయ కక్ష అని, ప్రతి ఒక్కరికీ అర్థం అవుతోందన్నారు. సీఎం జగన్‌కు బుద్ధిచెప్పే సమయం ఆసన్నమైందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి రావడం ఖాయమని.. ఇంతకు ఇంత అనుభవించాల్సి వస్తుందన్నారు. ఇలాంటి బెదిరింపులకు చంద్రబాబునాయుడు కానీ, మా తెదేపా వర్గీయులు కానీ భయపడేది లేదని, ప్రజలకు సేవ చేయడంలో మేము నిమగ్నమై ఉంటామని అన్నారు. తాత్కాలికంగా అన్యాయం గెలిచినా చివరకు న్యాయమే గెలుస్తుందని తెలిపారు.

# స్కిల్ డెవలప్‌మెంట్‌లో అవినీతి వల్లే చంద్రబాబు అరెస్టు

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి



**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

స్కిల్ డెవలప్మెంట్ లో సీమన్స్ సంస్థ పేరు వాడుకుని లేని ప్రాజెక్టును ఉన్నట్టుగా సృష్టించి పథకం ప్రకారం 371 కోట్లు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కొల్లగొట్టడము వల్లనే అరెస్ట్ అయ్యాడని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొట్లాది రూపాయల ప్రజాధనాన్ని అంత ఖాతాల్లో జమ చేసుకున్న చంద్రబాబు కేబినెట్ ఆమోదం లేకుండానే కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనుడని పేర్కొన్నారు. జీఎస్టీ ఇంటెలిజెన్స్, ఐటీ, ఇడి, సెబీ, ఇలా ఏజెన్సీలన్నీ కూడా దర్యాప్తు చేసిన స్కామ్ ఇదని తెలిపారు.

దోచేసిన సొమ్మును విదేశాలకు పంపించి అక్కడి నుంచి తిరిగి దేశంలోకి వచ్చిందని వివరించారు. చంద్రబాబు జూన్ 2014 అధికారం చేపట్టిన రెండు నెలలకే ఈ స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ ఊపిరి పోసుకుందన్నారు. ప్రాజెక్టు మొత్తం ఖర్చు 3,356 కోట్లని, ఇందులో ప్రభుత్వ వాటా పది శాతం అని, 90 శాతం సిమెన్స్ పెట్టుకుందని చెప్పారు, అంటే దాదాపుగా 3,000 కోట్ల రూపాయలు సిమెన్స్ ఇస్తుందని చెప్పారు. సీఎం చెప్పారు కాబట్టి విడుదల చేయమని చీఫ్ సెక్రటరీ నేరుగా ఫైలు పై రాసారని తెలిపారు. 70 కి పైగా షేల్ కంపెనీల ద్వారా చేతులు మారి మారి తిరిగి చంద్రబాబు కు వచ్చిందని ఆరోపించారు. ప్రజా సొమ్మును తిమింగలంలా తినేస్తున్న చంద్రబాబుకు రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ బుద్ధి చెప్పాలని కోరారు. ఈ స్కామ్ మాత్రమే కాదు ఇంకా ఆయన చేసిన మరెన్నో స్కాములు త్వరలోనే అధికారులు బయట పెడతారని తెలిపారు. చంద్రబాబు అరెస్టుపై తెలుగు దేశం పార్టీ నాయకులు చేస్తున్న ధర్నాలు, నిరసనలు, రాస్తారోకోలు అర్థంపర్థం లేనివని కొట్టి పారేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వరికూటి ఓబుళరెడ్డి, కాకర్ల నాగ శేషారెడ్డి, ద్వార్శల భాస్కర్ రెడ్డి, రాయపు రెడ్డి, పాలగిరి ఖాజామోద్దీన్, కమాల్ బాష తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడు అరెస్ట్‌తో

# టీడీపీ శ్రేణుల్లో పెల్లుబుకుతున్న నిరసనలు

**కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:**

టీడీపీ జాతీయ నాయకుడు నారా చంద్రబాబునాయుడును శనివారం ఉదయం అరెస్టు చేయడంతో అటు రాష్ట్రంలో కడప. అన్నమయ్య జిల్లాల్లో తీవ్ర ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకున్నాయి. టీడీపీ వ్రేణుల్లో నిరసనలు పెల్లుబుకుతున్నాయి. జిల్లాలో ఎటు చూసినా నిరసనలు, రాస్తారోకోలు చోటు చేసుకుంటున్నాయి. టీడీపీ అగ్రనేతలు అందరినీ పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. దీంతో టీడీపీ కార్యకర్తల్లో, టీడీపీ శ్రేణుల్లో తీవ్ర నిరసనలు చోటు చేసుకోగా బస్సుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. చంద్రబాబునాయుడు అరెస్టు తో ఎటు వంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా కడప జిల్లాలో టీడీపీ అగ్రనేతలను పోలీసులు అరెస్టు చేశారు. చంద్రబాబును విడుదల చేసేంత వరకు ఉద్యమాన్ని ఆపమని తెదేపా నేతలు, కార్యకర్తలు పిలుపునిచ్చారు.

**చంద్రబాబు అరెస్టుపై స్పందించిన ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్**

టీడీపీ అధినేత మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు అరెస్టుపై ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మాట వరసకైనా సమాచారం ఇవ్వకుండా అరెస్టు చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అరెస్టు చేసేందుకు గవర్నర్ కానీ, గవర్నర్ కార్యాలయం కానీ, సీఐడీ అధికారులు సంప్రదించలేదు. మాజజీ సీఎంగా ఉన్న చంద్రబాబును అరెస్టు చేయాలంటే అవినీతి నిరోధక చట్టం కింద గవర్నర్ అనుమతి తప్పనిసరి. 2018లో చేసిన చట్ట సవరణ తరువాత గవర్నర్ అనుమతి తీసుకోవాల్సిందే కానీ ప్రస్తుత గవర్నర్ 2021లో కేసు నమోదు చేసినప్పుడు ఉన్న గవర్నర్ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని సమాచారం. చంద్రబాబును అరెస్టు చేసిన వ్యవహారం కూడా గవర్నర్‌కు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. మీడియాలో వచ్చిన వార్తల ద్వారానే గవర్నర్ తెలుసుకున్నారని పేర్కొంటున్నాయి.

**ఎస్ఐటీ కార్యాలయంలోకి చంద్రబాబునాయుడు అడ్వకేట్లను అనుమతించని పోలీసులు**

అధికారుల తీరుపై అడ్వకేట్‌ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అడ్వకేట్లను అనుమతించి చంద్రబాబు లాయర్లు నలుగురిని నిలిపివేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం అరెస్టు నుంచి ఇప్పటి వరకు అన్నిట్లో నిబంధనలకు విరుద్ధంగా దర్యాప్తు అధికారులు పనిచేస్తున్నారని ఆరోపణ లున్నాయి. అడ్వకేట్లను ఏ నిబంధనల ప్రకారం ఎందుకు అనుమతించడం లేదని చెప్పాలంటూ డిమాండ్ చేశారు.

# జగన్‌మోహన్‌రెడ్డి రాక్షసత్వానికి రోజులు దగ్గర పడ్డాయి

### తెదేపా రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు నారా రవిప్రకాష్‌నాయుడు



**పీలేరు, సెప్టెంబరు 9 ప్రభాతవార్తః**

తెదేపా జాతీయ అధ్యక్షులు, మాజీ సీఎం, ప్రధాన ప్రతిపక్షనేత నారా చంద్రబాబునాయుడు అరెస్టుగా నిరసనగా తెదేపా అధ్యక్షులు అచ్చెన్నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు తెదేపా శ్రేణులు పీలేరు పట్టణంలోని తెదేపా కార్యాలయం నుంచి కోటపల్లె సర్కిల్ వరకు నల్ల బ్యాడ్జీలతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేస్తూ ర్యాలీ, దర్నా చేపట్టారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెదేపా రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు మల్లారపు రవిప్రకాష్‌నాయుడు పాల్గొని మాట్లాడుతూ లోకేష్ యువగళం పాదయాత్ర చంద్రబాబు కార్యక్రమాలకు వస్తున్న జనాదరణ చూసి ఓర్వలేక కక్షసాధింపు చర్యలకు పాల్పడుతూ చంద్రబాబునాయుడును అక్రమ అరెస్టు చేయడం దారుణమని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. నాలుగేళ్లుగా తెదేపా నాయకులు కార్యకర్తలపై అక్రమ అరెస్టు చేయడం దారుణమని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. నాలుగేళ్లుగా తెదేపా నాయకులు, కార్యకర్తలపై అక్రమ అరెస్టులు చేసి భయపెట్టాలని చూడడం పిరికిపంద చర్యని ఎంతమందిని అరెస్టు చేసిన భయపడేదిలేదని జగన్ మోహన్‌రెడ్డి నీ పతనానికి నువ్వేనాంది పలుకుతున్నావు, గుర్తుపెట్టుకో ఖబడ్దార్ గుర్తుంచుకో అంటూ రాబోయే రోజుల్లో భారీగా మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. వైకాపా ప్రభుత్వానికి ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారని జగన్ మోహన్‌రెడ్డి రాక్షసత్వానికి రోజులు దగ్గర పడ్డాయని రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

# చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా రాజంపేటలో రాస్తారోకో

### జగన్‌రాజు, బత్యాల, విశ్వనాధ్‌నాయుడు అరెస్ట్

**రాజంపేట అర్బన్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త**



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా రాజంపేటలో తెలుగుతమ్ముళ్లు రాస్తారోకో నిర్వహించారు. నియోజకవర్గ సీనియర్ నేత చమర్తి జగన్‌రాజు ఆధ్వర్యంలో జాతీయ రహదారిలో ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహించారు. నల్లబ్యాడ్జిలు ధరించి జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సైకో పోవాలి - చంద్రబాబు రావాలంటూ నినాదాలు చేశారు. మరో వైపు శనివారం తెల్లవారుజామునుంచే పోలీసులు తెలుగుదేశంపార్టీ నాయకులను ఎక్కడి కక్కడ గృహనిర్బంధం చేశారు. జగన్‌రాజును ఆయన నివాసంలోనే గృహనిర్బంధం చేశారు. తిరుపతి నుంచి వస్తున్న మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్‌రాయుడు, రైల్వేకోడూరు ఇన్‌ఛార్జి కస్తూరి విశ్వనాథ్‌నాయుడును బాలుపల్లె సమీపంలో అదుపులోకి తీసుకున్నారు. చెంగల్‌రాయుడును చిట్వేలి పోలీసుస్టేషన్‌కు తరలించారు. మరోవైపు కస్తూరి విశ్వనాధ్‌నాయుడును ఓబులవారిపల్లె పోలీసుస్టేషన్‌కు తరలించారు. రాజంపేటలో జాతీయ రహదారిలో రాస్తారోకో చేస్తున్న జగన్‌రాజు, రాష్ట్ర కల్లుగీత ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్ కొమరా వెంకటనరసయ్య, వీరబల్లె మండల కమిటి అధ్యక్షుడు భానుమూర్తిరాజులను, ఉదయమే ఆందోళన చేసిన పార్టీ మండల కమిటి అధ్యక్షుడు గన్నె సుబ్బనరసయ్యానాయుడు, పార్లమెంట్ అధికార ప్రతినిధి అద్దెపల్లె ప్రతాప్‌రాజు, గుగ్గిళ్ల చంద్రమౌళి, మేకవారిపల్లె రమణ, సంజీవరావు, కొల్లి రెడ్డయ్యనాయుడులను కూడా అరెస్ట్ చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు.

# పులివెందులలో టీడీపీ శ్రేణుల నిరసన ర్యాలీ

**పులివెందుల, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :**



తెదేపా అధినేత, మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు అరెస్టును ఖండిస్తూ పులివెందుల అర్బన్, రూరల్ కార్యకర్తలు, నాయకులు శనివారం నిరసన ర్యాలీ చేశారు. తెదేపా నాయకులు మద్దూరి వెంకట రామిరెడ్డి, తొండూరు మండల కన్వీనరు శివమోహన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టి అధికార ప్రతినిధి మహబూబ్‌బాషా, రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి అజ్జుగుట్టు రవితేజరెడ్డి, సీనియర్ నాయకులు పుచ్చా దేశాయ్‌రెడ్డి, శనివారపు భాస్కర్‌రెడ్డి, ఇనగలూరు బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి కాశీం, నియోజకవ్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బాలుడు, బాబు, నాగేశ్వర్‌రెడ్డి, కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**- చక్రాయపేటలో ః** తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ చక్రాయపేట మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు, చక్రాయపేట మండల ఇన్‌ఛార్జి తాళ్లపల్లె మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో అశోక్, చంద్ర, శంకర్‌రెడ్డి, బాలే రామాంజులరెడ్డి, ప్రసాద్ రెడ్డి, రవీంద్రరెడ్డి, పరమేశ్వర, బిటిపల్లె అమర, ఆంజనేయులు, సుబ్బ రామయ్య, పూర్ణ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, నరసింహులు, భాస్కర్‌రెడ్డి, లోమడ రవీంద్రారెడ్డి, బెల్లం వెంకటరమణ, రామాంజి, మండలనాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టుపై వెల్లువెత్తిన నిరసనలు

### పోలీసుల అదుపులో టిడిపి నాయకులు



**మదనపల్లె, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :**

నారా చంద్రబాబునాయుడు అరెస్టుతో పట్టణంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు శనివారం నిరసనలు వ్యక్తం చేశారు. నీరుగుట్టవారిపల్లె మార్కెట్‌యార్డు ఎదుట, బెంగుళూరు బస్టాండు, నిమ్మనపల్లె సర్కిల్ ప్రాంతాల్లో ధర్నాలు చేపట్టారు. మదనపల్లె డిఎస్‌పి కేశప్ప ఆధ్వర్యంలో పోలీసులు టిడిపి నాయకులు, కార్యకర్తలను అదుపులోకి తీసుకొని వన్‌టౌన్, టూటౌన్ పోలీస్టేషన్‌కు తరలిం చారు. ఈ సందర్భంగా ఎస్‌ఏ మస్తాన్, మాజీ మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ భవాని ప్రసాద్, దొమ్మలపాటి యశ్వీరాజ్, చాణిక్యతేజ్, ఎస్.ఎం.రఫిలు మాట్లాడుతూ రాజకీయ కక్షతోనే నారా చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేశార న్నారు. ఆధారాలు లేకుండా సిఐడి పోలీసులు అరెస్టు చేయడం హేమమైన చర్య గా ఉందన్నారు. ప్రభుత్వం కక్షసాధింపుతోనే ఇలాంటి అరెస్టులకు పాల్పడు తోందన్నారు. టిడిపి నాయకులపైన, కార్యకర్తలపైన కేసులు నమోనదు చేసి భయభ్రాంతులకు గురి చేస్తొందన్నారు. ఈ కార్యక్రమంలో సోఆప్ శీనా, శ్రీనివాసులు, మహిళా టిడిపి నాయకురాళ్ళు, కార్యకర్తలు పాల్గొన్నారు. టిడిపి సీనియర్ నాయకులు మార్పూరి సుధాకర్‌నాయుడుతో పాటు పలువురి టిడిపి నాయకులను హౌస్ అరెస్టు చేయడం జరిగింది.

## నాడు-నేడు కాంగ్రెస్ పార్టీ నిరుపేద వర్గాల పక్షపాతి

– రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కె.ఎస్.షానవాజ్

**తంబళ్లపల్లె, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:**



దేశంలో నాటికి, నేటికి కాంగ్రెస్ పార్టీ నిరుపేద వర్గాల పక్షపాతిగా నిలిచినట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.ఎస్. షానవాజ్ పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రుల పాలనలో రైతులకు ఉచిత విద్యుత్తు, ఫీజు రీఎంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ తో పాటు పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు చెప్పారు. గతంలో మాయ మాటలతో గద్దెనెక్కిన బీజేపీ ప్రభుత్వం ప్రజలకు చేసింది శూన్యమని ఎద్దేవా చేశారు. నల్లధనం బయటపెట్టి ప్రజలకు పంచుతామన్న హామీ ఏమైందని ప్రతి నిరుపేదు ఆదుకుంటామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. అన్న దమ్ముల్లా కలిసి మెలసి ఉన్న భారతీయుల్లో కుల, మతాల పేరుతో చిచ్చుపెట్టి పబ్బం గడుపుతున్నట్లు విమర్శించారు. నేడు కేంద్ర, రాష్ట్ర అసమర్థ పాలనతో నిరు పేదలు జీవించే పరిస్థితి లేదన్నారు. నాడు కేంనరదంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకం నేడు నిరుపేదలకు అండగా నిలిచిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. నాడు మాపాలనలో గ్యాస్ ధర రూ.400 ఉంటే నేడు రూ.1100, నాడుడీజిల్ రూ.60 ఉంటే నేడు రూ.120కి చేరిందన్నారు. సరుకుల దరలు ఆకాశాన్ని అంటాయని పేదల నడ్డి విరుస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరిగి కాంగ్రెస్ పార్టీ దేశంలో రాష్ట్రంలో అధికా రంలోకి రావడం ఖాయమని ఇందుకు నిదర్శనం కర్ణాటకెన్నికలే అని గుర్తు చేశారు. రాష్ట్రంలో నేటికీ రాజధాని పేరు చెప్పుకోలేని దుస్థితి ఏర్పడిందని ఎప్ప టికీ అమరావతి రాజధానిగా గుర్తిస్తామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి డబ్ల్యూసీసీ మీటింగ్‌లో చర్చలు జరిగాయని త్వరలో వైఎస్ షర్మిల పార్టీలోకి రాబోతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి నిజాయితీ కలిగిన కార్యకర్తలను గుర్తించి బూతుస్థాయి నుంచి కమిటీలు ఏర్పాటు తో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి గతంలో మేము చేసిన అభివృద్ధిపై ప్రజల్లోకి వెళ్లి వారి మన్ననలు పొంది అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## నాడు నేడు 145 పనులకు రూ.9.11 కోట్లు



**తంబళ్లపల్లె, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె మండలంలోని పాఠశాలలు, అంగన్‌వాడీ భవనాలకు నాడు నేడు 2వ విడతలో 145 పనులకు గాను ర.9.11 కోట్ల నిధులతో పనులు జరుగు తున్నట్లు ఎంఈవో త్యాగరాజు విలేకరులకు తెలిపారు. కుక్కరాజుపల్లి పాఠశాల రెండు పనులకు రూ.15.93లక్షలు, గోదిదిన్నె జడ్పీ హైస్కూలుకు 9 పనులకు రూ.62.03లక్షలు, ట్రైబల్ స్కూలకు రూ.2.85లక్షలు, తంబళ్లపల్లె హరిజనవాడ స్కూలుకు రూ.1.173లక్షలు, శ్రీనివాస కాలనీ పాఠశాలకు రూ.11.98లక్షలు, మండల పరిషత్ పాఠశాలకు రూ.4.73లక్షలు, కస్తూర్బా గురుకులానికి రూ.87.84లక్షలు, ఎద్దులవారిపల్లి పాఠశ్యాలకు రూ.2.47లక్షలు, పంచాలమర్రి పాఠశాలకు రూ.4.87లక్షలు, వడ్డిపల్లి పాఠశాలకు రూ.28.77 లక్షలు, కోసువారిపల్లి పాఠశాలకు రూ.4.29 లక్షలు, నల్లగుట్ట హరిజనవాడ పాఠశాలకు రూ.2.47లక్షలు, బలకవారిపల్లె పాఠశాలకు రూ.11.9లక్షలు, జడ్పీ హైస్కూలు కోసువారిపల్లి 9 పనులకు రూ.90.07లక్షలు, రేణుమాకులపల్లి పాఠశాలకు 22.77లక్షలు, దండువారిపల్లి పాఠశాలకు రూ.15.65లక్షలు, వారిపల్లి యూపీ స్కూలుకు రూ.4.15లక్షలు, రేనుమాకులపల్లి జడ్పీ హైస్కూలుకు 1.14 కోట్లు బీఎస్ఆర్ వడ్డీపల్లి ట్రైబల్ స్కూలుకు రూ.2.18లక్షలు, రెడ్డివారిపల్లి యూపీ స్కూలుకు రూ.2.4లక్షలు, కుక్కరాజుపల్లి పాఠశాల 10 పులకు రూ.26.47 లక్షలు, కన్నెమడుగు జడ్పీ హైస్కూలుకు రూ.107.89 కోట్లు సోషల్ వెల్ఫేర్ సొసైటీ నిర్మాణానికి రూ.2.28 కోట్లు నిధులతో పనులు శరవేగంగా జరుగుతున్నట్లు ఎంఈవో త్యాగరాజు విలేకరులకు తెలిపారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుతో ప్రజాస్వామ్యం ఖూనీ

**రాయచోటి సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని మాజీ ఎమ్మెల్యే రవేష్ కుమార్ రెడ్డి ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. రాయచోటి పట్టణం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శనివారం రాయచోటి పోలీసులు రమేష్ కుమార్ రెడ్డిని హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అయన విలేఖర్లతో మాట్లాడుతూ వైసిపి పాలనకు రోజులు దగ్గర పడ్డాయని తెలుగు దేశం కార్యకర్తలను, నాయకులను బెదిరించాలని చూస్తే భయపడేదే లేదన్నారు. తెలుగు దేశం ప్రపంజనాన్ని చూసి చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడం ప్రజాస్వామ్యం కాదన్నారు. పాత కేసుల్లో అక్రమంగా పేర్లు చేరుస్తూ చంద్రబాబును అరెస్టు చేసి దోషిగా చూపంచాలని ప్రయత్నం చేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ప్రయత్నించడం ప్రజలు నమ్మే రోజుల పోయాయన్నారు. ఈ సందర ్భంగా టిటిడి పాలక మండలి చైర్మెన్ సుగవాసి ప్రసాద్ బాబును అరెసు చేశారు. ఈ సందర్భంగా తన అనుచరుతో ఆయన ర్యాలీ చేయడానికి ప్రయత్నించగా ఆయనను అదుపులోనికి తీసుకొని అరెస్ట చేసి పోలీసు స్టేషన్ కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న కార్యకర్తలు బారీ సంఖ్యలో గుమికూడారు. అనంతరం విడుదల చేశారు.

## రాజీ మార్గమే రాజ మార్గం

**లక్కిరెడ్డిపల్లె సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

రాజీ మార్గమే రజ మార్గమని లక్కిరెడ్డిపల్లె సివిల్ కోర్టు జడ్జిపై జన్నిష పేర్కొన్నారు. జాతీయ లోకదాలత్ లో బాగంగా కాదలత్ కార్యక్రమమం నిర్వహిం చారు. ఈ లోకదాలత్‌లో చక్రాయపేట, గాలివీడు, లక్కిరెడ్కిడపల్లె, స్టేషన్‌లకు సంబందించి 161 క్రిమినల్ కేసులు పరిష్కారం అయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షనికావేంలో వాదులాట చేసుకోకూడదని తెలిపారు. సమస్యలు పోలీస్ స్టేషన్ వరకు వెల్లకుండా పరిష్కరించుకోవాలన్నారు.కార్యక్రమమంలో న్యాయవాదులు రాయ చంద్రారెడ్డి, చెన్న క్రిష్ణయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రావణ మాస వేడుకలు

**రామాపురం,సెప్టంబర్09, ప్రభాతవార్త:**

కర్నూలు చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని గువ్వల చెరువు సమీపాన వెలసిన ఆంజనేయ శ్వామి ఆలయంలో శనివారం శ్రీనివాసులు ఆద్వర్యంలో శ్రావణ మాస వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగ ఉదయాన్నే మహిళలు భక్తి శ్రద్దలతో స్వామికి ప్రత్యేక పూజలు చేసి అబిషేకాలు చేశారు. గ్రామంలో పెద్దసంఖ్యలో భక్తులు ఆలయానికి వచ్చి దేవును దర్శనం చేసుకున్నారు. ఈ సందర ్భంగా ఆలయంలో భజనలు, హరికథ లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బంకు సుబ్బయ్య, వెంకటయ్య, సుబ్బరాయుడు

## రేపటి నుండి ఉలవలు పంపిణీ : ఏవో

**రామాపురం,సెప్టంబర్09, ప్రభాతవార్త:**

మండలంలో రేపటి నుండి ఉలవలు పంపిణీ జరుగుతుందని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల ఏఓ నాగమణి తెలిపారు. శనివారం ఆమె విలేఖర్లతో మాట్లాడుతూ మండలానికి 425 క్వింటాళ్ల ఉలవలు మంజూరు అయ్యాయని, వీటిని ఖరీషఫ్ 2023 సంవత్సరానికి గాన వర్షాభావ పరిస్తితల వలన పంటతలు సాగు చేయాని రైతులకు 80శాతం సబ్సీడీతో సోమవారం నుండి అన్ని రైతు భరోసా కేంద్రాలలో రైతులు వెళ్ళి ఉలవలను తీసుకోవచ్చున్నారు. 10కేజీల పూర్తి ధర 1080 రూపాయలు ఉండగా రైతులు కేవలం 216 రూపాయలు చెల్లించి తీసుకోవాలని తెలిపారు.

## మండెం లక్ష్మీ నరశింహస్వామికి పోటెత్తిన భక్తులు

**చిన్నమండ్యం,సెప్టంబర్09, ప్రభాతవార్త:**

మండలంలోని దేవగుడిపల్లె గ్రామంలో జల్లావాండ్లపల్లె సమీపంలో మాండవ్యనది ఒడ్డున వెలసిన మహా మహిమాన్వితుడు మండెం లక్ష్మీనరశింహ స్వామి దర్శనానికి భక్తులు శనివారం పోటెత్తారు. ఆఖరి శ్రావణ శనివారం కావడంతో భక్తులు ఎక్కువగా హజర్రై తమ మ్రెక్కలు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రజలే కాక ఇతర ప్రాంతాలనుండి విషేశంగా ప్రజలు వచ్చి స్వామి కి ప్రత్యేక పూజలు చేశారు.

## చవితి వేడుకలను సామరస్యంగా జరుపుకోండి

ఎస్ఐ రమేష్

**చిన్నమండ్యెం,సెప్టంబర్09, ప్రభాతవార్త:**

మండలంలోని ప్రజలందరూ వినాయక చవితి వేడుకలను ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని మండల యస్సై రమేష్ అన్నారు.శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మండలంలోని ప్రజలు భక్తి శ్రద్దలతొ వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలన్నారు. మరియు వినాయక విగ్రహాలు పెట్టదలుచుకున్న వారు ముందుగా పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. మరియు నిమజ్జనం రోజును ముందుగానే తెలియజేయాలన్నారు. మైక్, డిజేకు అనుమతి మాత్రం రాయచోటి డి.యస్.పి అనుమతి తీసుకోవాలన్నారు. వినాయక విగ్రహం వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సి న భాద్యత ఆ విగ్రహ కమిటీదే అన్నారు.

## చంద్రబాబు అరెస్టు పై నిరసన

**చిన్నమండ్యెం,సెప్టంబర్09, ప్రభాతవార్త:**

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేశంలోనే అవినీతి రహిత నాయకుడు, అలాంటి మా నాయకుడి మీద కేసు పెట్టడం అన్యాయమని చిన్నమండ్యం టిడిపి నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు చంద్రబాబు నాయుడిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమమంలో తెలుగు యువత అధ్యక్షుడు తౌహిడ్,మాజీ సర్పంచ్ మల్లికార్జున, శివయ్య నాయుడు, తాంజీర్, లక్షుమయ్య సిద్దయ్య, క్రిష్ణారెడ్డి, శిదయ్య, రామక్రిష్ణ, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలతోనే పేదల అభ్యున్నతి

ఎం.ఎల్.ఏ శ్రీకాంత్ రెడ్డి

**లక్కిరెడ్డిపల్లె ,సెప్టంబర్09, ప్రభాతవార్త:**

సంక్షేమ పథకాలతోనే పేదల అభ్యున్నతి చెందుతారని ఎంఎల్ఏ శ్రీకాంత రెడ్డి పేర్కొన్నారు. శనివారం లక్కిరెడ్డిపల్లె మండలం కాకుళారం గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో యం.పిపి మద్దిరేవల సుదర్సన్ రెడ్డి తో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పిచ్చిగుంట్లపల్లె , మునిరెడ్డిపల్లె, తదితర పల్లెలలో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజలను పలకరిస్తూ సమస్యలపై ఆరా తీశారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పలాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందలేని వారికి అక్కడికక్కడే పరిష్కరం చేసారు. ఈ కార్యక్రమమంలో ఈ సందర్భంగా ఆయన గ్రామాలలో నెలకొన్న సమస్యల పట్ల దృష్టి పెట్టారు. అలాగే భూ హక్కు పథకం పై కూడా చర్చించారు. ఈ కార్యక్రమమంలో వైసిపి నాయకులు సర్పంచులు, మజీ సర్పంచులు, అధికారుల పాల్గొన్నారు.

## పోలీసుల పహారాలో మండిపల్లె భవన్

**రాయచోటి టౌన్,సెప్టంబర్09, ప్రభాతవార్త:**

మాజీ ముఖ్యమం త్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ లరెస్టుక నిరసనగా శనివారం స్థానిక మండిపల్లె భవన్ నందు నల్ల బ్యాడ్జీలు ధరించి మౌన నిరసన తెలిపారు. ఈ కార్యక్రమమంలో రాయచోటి టిడిపి యువ నాయకుడు మండిపల్లె లక్ష్మీప్రసాద్‌రెడ్డ, తో పాటు వారి అనుచరులు భాస్కర్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, రమణా రెడ్డి, చిన్నప్ప, విస్ణు వర్దన్ రెడ్డి, నాగార్జున రెడ్డి, యోగాంజి రెడ్డి, కుమార్ రెడ్డి, ఉమేష్ రుద్ర, గోపీ, రమేష్ యాదవ్, అన్వర్, సాహుల్ నాయుడు, లను మండిపల్లె భవన్ లోనే నిర్బందించడం జరిగింది.

## చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా కలెక్టరేట్ ఎదుట నిరాహార దీక్ష

మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్‌రెడ్డి

**రాయచోటి,సెప్టంబర్09, ప్రభాతవార్త:**

మాజీ రాష్ట్రముఖ్యమంత్రి తెలుగు దేశం జాతీయ అధ్యక్షుడు, నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆదివారం రాయచోటి పట్టణం అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు దీక్ష కార్యక్రమము కొనసాగుతుందని రమేష్ కుమార్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల కార్యకర్తల నుండి నాయకుల వరకు అందరూ పాల్గొని దీక్షను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడం శోచనీయం

**లక్కిరెడ్డిపల్లె సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడును అరెస్టు చేయడ శోచనీయమని టిడిపి మండల క్లస్టర్ ఇంచార్జ్ ప్రబాకర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం 6గంటలకే ఆయనను పోలీసులు బయటకు రానీయకుండా హౌస్ అరెస్టు చేశారు. టిడిపి నాయకులను ఎక్కడా తిరగకుండా ఎక్కడి వారిని అక్కడే ఆపేశారు. ఈ సందర ్భగా ప్రబాకర్ రెడ్డి మాట్లాడుతూ ఏ తప్పు చేయని బాబును అరెస్టు చేయడం వైసిపి ప్రభుత్వం సిగ్గుపడాలన్నారు. జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతన్న విషయాన్ని జీర్ణించుకోలేకే అరెస్టులు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమమంలో సర్పంచులు లక్ష్మీనారాయణ, యర్రంరెడ్డి, రజాక్, బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## మాతమ్మ గుడికి 60 సిమెంట్ బస్తాలు వితరణ

**రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త**

రైల్వేకోడూరు నియోజకవర ్గంలోని పుల్లంపేట మండలం వల్లూరుపల్లె మాతమ్మ దేవస్థానాన్ని నిర్మిస్తున్న సందర్భంలో రైల్వేకోడూరు వైసిపి నాయకులు వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు 60 సిమెంటు బస్తాలను విరాళంగా అందజేశారు. అదేవిధంగా దేవాలయాల నిర్మాణాలకు ప్రత్యేకంగా ధ్వజారెడ్డి విరాళాలను అందజేస్తున్నారు.

## 6 మంది టిడిపి నాయకులు అరెస్ట్

**రామాపురం,సెప్టంబర్09, ప్రభాతవార్త:**

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా మండల స్థాయి, గ్రామ స్థాయి నాయకులైన రవి కుమార్ రెడ్డి, పట్టాబి రెడ్డి, పెద్ద సుబ్బరాయుడు, మదన్‌మోహన్, టి.యువరాజు, షేక్ అజాం, చీకటి హరిప్రసాద్‌ను అరెస్ట్ చేసినట్లు యస్సై కొ ండారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.


## చంద్రబాబు నాయుడు అరెస్టు దుర్మార్గమైన చర్య

**సంబేపల్లె, సెప్టంబర్09, ప్రభాతవార్త:**

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టు సందర్భంగా సంబేపల్లె మండలంలో టిడిపి నాయకులు ఎటువంటి ఆందోళనలు చేపట్టకుండా ముందస్తు హౌస్ అరెస్టులు స్టేషన్ అరెస్టులు చేశారు. ఈ సందర ్భంగా మాజీ జెడ్పీటీసీ మల్లు నరసారెడ్డి సోదరుడు విస్నువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగేశ్వర్ నాయుడు, అరుణ కుమారి లను ఉదయమే హౌస్ అరెస్టు చేశారు. అనంతరం మాజీ ఎంపీటీసీ గుట్టపల్లె నాయకులు నారా ప్రభాకర్ నాయుడు, రాళ్ళపల్లె వేణుగోపాల్ నాయుడు, వక్కలదొడ్డి అశోక్, లతో కూడా టిడిపి నాయకులను అరెస్టు చేవారు.

## పంటకాల్వల ఆక్రమణలని తొలగించి నీళ్లివ్వండి సారూ!

**ఖాజీపేట సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



మా గ్రామానికి సాగునీరు అందిస్తున్న కాలవ ఆక్రమణలకు గురైంది ఆ ఆక్రమణలని తొలగించి మా పొలాలకు సాగునీటి వసతి కల్పించండి అంటూ స్పందన మెట్లెక్కాడు రిటైర్డ్ ఉద్యోగి గజ్జల మల్లారెడ్డి. శనివారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మా స్వగ్రామం అయిన కె.సుంకేసుల గ్రామానికి ఖాజీ పేటలోని వక్కిలేరు గుండా పొలాలకు సాగునీరు అందించేందుకు పూర్వము 100 సంవత్సరాల నుండి 2 కి.మీ మేర కాలువ ఉన్నది దాదాపు 601 ఎకరాలకు సాగునీరు అందుతూ ఉండేది. ఈ కాలువపై కొందరు ఆరు చోట్ల ఆక్రమించుకుని అక్రమకట్టడాలు నిర్మించి యున్నారు. వీరందరికి 2016 నుండి ఇప్పటివరకు నాలుగుసార్లు నోటీసులు కూడా పంపించామని అన్నారు. ఎలాంటి స్పందన లేకపోవడంతో జనవరి 23వ తేదీన స్పందన కార్యక్రమంలో తహసీల్దారుకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అప్పటినుండి ఇప్పటివరకు ఏ తహసిల్దారు దీనిపైన దృష్టి పెట్టలేదని, సమస్యను పరిష్కరించక పోగా ఆక్రమణదారుల సామాజిక వర్గానికి చెందిన ఒక సర్వేయర్‌తో సర్వే చేయకుండానే సర్వే చేసినట్లు తప్పుడు రిపోర్ట్ ఇచ్చారని ఆయన ఆరోపిం చారు. జూన్ 19వ తారీఖున కడప స్పందనలో అర్జీ ఇవ్వగా సెప్టెంబర్ 17 నాటికి జెసిబి తో అక్రమ కట్టడాలను తొలగించమని ఖాజీపేట తహసిల్దార్ కు ఆదేశాలు ఇచ్చారనీ కానీ తహసిల్దారు ఇప్పటివరకు కాల్వపైన ఉన్న అక్రమ కట్టడాలను కనీసం వచ్చి చూడలేదనీ , నా అర్జీ పైన సెప్టెంబరు 11వ తేదీన తిరిగి కాల్వపైన సర్వే చేయవలసిందిగా మండల సర్వేయర్ లను ఆదేశించారన్నారు. ఈ సందర్భంగా నేను రైతుల పక్షాన నిలబడుతూ సర్వే తర్వాత కాల్వపైన ఉన్న ఆక్రమణలను తొలగించకపోతే గ్రామ రైతులతో పాటు సెప్టెంబర్ 15వ తేదీన ఖాజీపేట తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేయిస్తానని పత్రికా మూలకంగా తెలిపారు . రైతు పక్షపాతినని చెప్పుకునే ప్రభుత్వం రాజకీయాలను పక్కనపెట్టి రైతుల పక్షాన నిలబడి రైతులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రజాప్రతినిధులను, అధికారులను, మీడియాను కోరారు.

## చంద్రబాబును అరెస్టు చేయడం దారుణం

టిడిపి సీనియర్ నేత పోలిసుబ్బారెడ్డి

**రాజంపేట సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఎలాంటి అవినీతి, నేరచరిత్ర లేని మచ్చలేని చంద్రుడు అని బాబు అని టిడిపి సీనియర్ నేత పోలి సుబ్బారెడ్డి తెలిపారు. శనివారం తెల్లవారుజామున జాతీయ నాయకుడు చంద్రబాబును అరెస్టు చేసి రాష్ట్రంలో ఇలాంటి అసాంఘిక ఘటన చోటు చేసుకోకుండా పోలీసులు టిడిపి నేతలను గృహ నిర్బంధ చేశారు. అందులో భాగంగా సుబ్బారెడ్డిని తిరుపతిలోని తన స్వగ్రామంలో గృహ నిర్బంధం పోలీసులు చేశారు. అక్రమ అరెస్టుకు మద్దతుగా నల్ల బ్యాడ్జి నోటికి కట్టుకొని రిలే నిరాహార దీక్ష చేపట్టారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ పాలన అధికారంలోకి వచ్చినప్పటినుండి అరాచకమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. ప్రతిపక్షంలోని నేతలపై అక్రమ కేసులు బనాయించి వారి కుటుంబాలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ప్రజలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైఖరిని గమనిస్తున్నారని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఈ దుష్ట పాలనకు తగిన బుద్ధి చెప్తారని ఆయన జోష్యం పలికారు.

## రామకృష్ణారెడ్డి మృతి బాధాకరం

ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధారాణి

**అట్లూరు సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

మండలంలోని కామసముద్రం గ్రామానికి చెందిన మాసునూరు రామకృష్ణారెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధ కరమని ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి. ఎమ్మెల్యే డాక్టర్ సుధా. రామకృష్ణారెడ్డి భౌతికగానికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. స్వర్గీయ మాసునూరు చిన్నపరెడ్డి రెండో కుమారుడు. బుల్లెట్ సుబ్బారెడ్డి తమ్ముడు. మూగబోయిన గ్రామా ప్రజలు నివాళులర్పించిన అర్పించిన జిల్లా రాజకీయ ప్రముఖులు

## 10లీటర్ల నాటుసారా స్వాధీనం వ్యక్తి అరెస్టు



**పీలేరు, సెప్టెంబరు 9 ప్రభాతవార్తః**

స్థానిక ఎస్ఈబీ ఎస్సైకి అందిన రహస్య సమాచారం మేరకు మండలంలోని మొరవ వడ్డేపల్లె గ్రామంలో దాడులు నిర్వహించగా ఎర్రయ్య అతని వద్ద 10లీటర్ల నాటుసారా కలిగి ఉండగా అతనిని అరెస్టుచేసి కేసు నమోదు చేసి రిమాండుకు పంపినట్లు ఎస్ఈబీ ఎస్సై లక్ష్మీనరసయ్య సిబ్బంది యోగానంద, రామయ్య, సుధాకర్, బాలకష్ణలు పాల్గొన్నారు.

## ప్రజాధనం దుర్వినియోగం చేసినందుకే అరెస్టు

**సుండెపల్లె,సెప్టంబర్09, ప్రభాతవార్త:**

ప్రజాదనాన్ని దుర్వినియోగం చేశారు కాబట్టే చంద్రబాబు నాయుడును అరెస్టు చేశారని సర్పంచ్ జయచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. మీజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేసిన అవినీతి ఆంధ్రప్రదేశ్ సిఐడి చట్టపరమైన చర్యలు తీసుకొని అరెస్టు చేయడం వ్యవస్థకే మంచిదన్నారు. యువత నైపుణ్యం అభివృద్ధి కోసం వేల కోట్లు ఖర్చు అని చెప్పి దానిని టిడిపి నాయకుల కనునన్నులలో దొడ్డిదారిన నిదులు స్వాహ చేసిన ఘనత చంద్రబాబుదే అన్నారు. అవినీతి లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ స్పందించాలని అలా చేస్తేనే భవిష్యత్ తరాలకు పౌరుడు చేసే గుణపాటం లాగా వుంటుందని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ అవినీతిలో తిమింగలాలను ఆధారాలతో సహ సిఐడి అరెస్టు చేశారన్నారు. చంద్రబాబును అరెస్టు చేస్తే కార్యకర్తలు ఆందోళనలు చేయాల్సి న అవసరం లేదని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువత స్కిల్ డెవలప్‌మెంట్ అనే కార్యక్రమము ప్రవేశపెడితే యువతనే నిరుద్యోగులుగా మార్చి యువతకు ఎలాంటి విద్యకు తోడ్పడని బాబు ను సమాజం సహించదన్నారు.

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూలు, అన్నదానం

**వీరబల్లి, సెప్టంబర్09, ప్రభాత వార్త:**

మండలంలోని మట్లి యల్లంపల్లి లో వెలసిన ఆంజనేయస్వామి కి4వ శ్రావణ శనివారాన్ని పురష్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహాంచారు. అదేవిదంగా బక్తులకు ప్రజలకు అన్నదానం చేవారు. ఈ కార్యక్రమంలో బాగంగా ఉదయం నుండి సాయంకాలం వరకు అన్నదానం చేవారు. చుట్టుప్రక్కల గ్రాయాల్లోని ప్రజలు దండోప దండాలుగా వచ్చి పూజలు చేశాలు. అంతేగాక మాండవ్యనది ఒడ్డున మహాభారతం జరిగే ప్రాంతంలో వెలసిన కోదండ రామ స్వామి దేవాలయం దగ్గర మట్లి తొగటపల్లెకు చెందిన చదివే రెడ్డెమ్మ, చిన్న నాగులు దంపతులు కలసి ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టను తమ స్వంత ఖర్చులతో చేపట్టడం జరితగింది. అనంతరం భక్తులకు అన్నదానం కార్య క్రమం నిర్వహాంచారు. ఈ కార్యక్రమమంలో అర్చకులు శ్రీధర్, శర్మ నిర్వహాంచారు. ఈ కార్యక్రమమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## బాబు అక్రమ అరెస్టు..ముమ్మాటికి జగన్ కుట్రే..



పెద్దమండ్యం సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

మాజిముఖ్యమంత్రిని ఎలాగైనా అరెస్టుచేయించాలని వైసీపిఅధికారంలోకి వచ్చినప్పటినుండి కుట్రలుచేస్తున్న విషయం తెలిసిందే. ఇంక అధికారం ఆరునెల్లే ఎంచేయాలో తెలియక సిఐడిలతో కుట్రపన్ని ఎలాగైనా ఏదోఒకస్కాంలో ఇరికించాలని వారితో చేతులుకలిపి విషయంఅంతా పోలీసులకు ముందస్తుగా చెప్పి ఏంతెలియనట్లు వారంరోజులు ముందుగా లండన్‌కు వెళుతున్నట్లు నాటకం ఆడారని ఇది అందరికి తెలిసిన విషయమేనని పెద్దమండ్యం మండల మాజి తెలుగుదేశం అద్యక్ష్యుడు సిద్దవరం ప్రసాద్ అన్నారు. శనివారం సిద్దవరంలో కార్యకర్తలతో బస్టాండ్‌కూడలిలో బాబు అరెస్టుకు నిరసన తెలిపారు.అక్రమకేసులు పెట్టి అర్ధరాత్రి వేళల్లో అరెస్టులు చేయడం రాక్షసపాలనకు నిదర్శనం అన్నారు. పైశాచిక అనందంలో మునిగితేలుతున్న వైసీపినాయకులకు ఇదే పరిస్థితి త్వరలోనే చవి చూస్తారని జోస్యం చెప్పారు. నీచరాజకీయాలకు పాల్పడి మీ పరువు, ప్రతిష్ట మీరే దిగజార్చు కుంటున్నారని. యువగళం పాదయాత్రకు, బాబు రోడ్‌షోలకు ప్రజలు వస్తున్న తీరు చూసి ఓర్వలేక అరెస్టులకు కుట్రలుపన్నారని స్పష్టంగా తెలుస్తుందన్నారు. ఇలాంటి కుట్రలకు, కేసులకు భయపడమని మా నాయకుడు తప్పుచేయడని ప్రజలకునమ్మకంఉందన్నారు.

## శ్రావణమాసంలో భక్తులకు అన్నదానం..



**కడప కార్పొరేషన్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:**

శ్రావణమాసం శుభ సందర్భంగా గంగ రూరల్ ఎన్విరాన్‌మెంట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గండి క్షేత్రంలోని కృష్ణుని మందిరంలో భక్తులకు అన్నదానం నిర్వహించడం మంచి పరిణామమని బీజేపీ కడప జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్‌రెడ్డి అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ఎం.శివకృష్ణ, ఎం. గంగయ్య, గాలి హరి, సుష్మ, భక్తులు పాల్గొన్నారు.

## అమీర్‌బాబు హౌస్ అరెస్ట్



**కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:**

తెదేపా జాతీయ అధ్యక్షులు మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడుపై అక్రమంగా ఆయనపైన పెట్టిన కేసులను మరియు ఆయనను అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ శనివారం నంద్యాలకు వెళ్తున్న కడప నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబును పోలీసులు ఆయన స్వగృహంలో హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన తన స్వగృహంలోనే నిరసన వ్యక్తం చేశారు.

## సినిమా థియేటర్లలో క్యాంటీన్ల దోపిడీని అరికట్టాలి..

– కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య



**కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:**

సినిమా థియేటర్లలో టికెట్లు కొనటం కంటే తినుబండారాలు కొనాలంటే భయమేస్తోందని కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. థియేటర్లలోకి వెళ్లి ఒక కూల్‌డ్రింక్ లేదా ఒక పాప్‌కాన్ తీసుకోవాలంటే మళ్లీ ఒక సినిమా టికెట్ కొన్నంత ధర అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పాప్‌కాన్ రూ.60, కూల్‌డ్రింక్ రూ.60, ఎగ్‌పఫ్ రూ.40 ఇలలా ధరలు చూస్తే వణికిపోయే పరిస్థితి ఉందన్నారు. తిను బండారాల రేట్లు క్యాంటీన్ యొక్క నోటీసు బోర్డులో ఉంచే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు పాలగిరి శివ, కార్మిక విభాగం నగర అధ్యక్షుడు ఉదయ్, నాయకులు అశోక్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మంపై స్టాలిన్ వ్యాఖ్యలు హేయనీయం

శివోహం కమిటీ అధ్యక్షుడు రాంప్రసాద్‌రెడ్డి



ప్రొద్దుటూరు అర్బన్ సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

సనాతన ధర్మంపై స్టాలిన్ వ్యాఖ్యలు హేయనీయమని శివోహం కమిటీ అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ కుమారుడు ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మాన్ని పూర్తిగా నిర్మూలించాలంటూ పిలుపునివ్వడం, కోట్లాది హిందూ ప్రజల మనోభావాలను అవమానపరచడమేనని వివరించారు. సనాతన ధర్మం సృష్టితోనే ప్రారంభమైనదని, ఆ పేరు లోనే ధర్మం వుందని తెలిపారు. గతంలో సుప్రీం కోర్ట్ ఇదే విషయాన్ని నొక్కి వక్కానించిందని గుర్తు చేశారు. సనాతన ధర్మాన్ని నిర్మూలిస్తానని అతను వ్యాఖ్యానించడం అవివేకం, పరిపక్వత లేని విధంగా వుండటంతో పాటు అతను స్వయంగా అతని రాజకీయ జీవితాన్ని నాశనం చేసుకున్నాడన్నారు. గొప్ప రాజకీయ కుటుంబం నుండి వచ్చిన ఆయన ఇలాం టి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. తమిళనాడు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన తిరిగి తన వ్యాఖ్యలకు కట్టుబడి వుంటానని పేర్కొనడం, అతని అనుచరులు కూడా మాట్లాడటం సరికా దన్నారు. దేశ రాజకీయాల్లో ఉనికి కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వలన రాజకీయ భవిష్యత్తునే కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఇకనైనా ఉదయనిధి స్టాలిన్ ఇలాంటి చర్యలు మానుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచిం చారు. కార్యక్రమంలో జగన్‌మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## పాపఘ్ని నదిని పరిశీలించిన సర్పంచి, తహసీల్దారు



**వేంపల్లె, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :**

వేంపల్లె మండలంలోని పాపఘ్ని నదిని వేంపల్లె సర్పంచి శ్రీనివాసులు, తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి శనివారం పరిశీలించారు. వేంపల్లె, వేముల మండలాల్లోని 28 గ్రామాలకు పాపఘ్ని నది ద్వారా తాగునీరు అందుతోంది. ఇటీవల కాలంలో పాపఘ్ని నది ద్వారా తాగునీటి సమస్య వస్తోంది. దీంతో తహసీల్దారు, సర్పంచులు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు.

## గండి వీరాంజనేయస్వామి భక్తులకు అల్పాహారం



**వేంపల్లె, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :**

వేంపల్లెలోని గండిరోడ్డులో గండి వీరాంజనేయస్వామి భక్తులకు శనివారం అల్పాహారం అందించినట్లు ఉపాధ్యాయులు నరసింహారెడ్డి తెలిపారు. శ్రావణ మాసం నాల్గో శనివారం సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఉదయం అల్పాహారం అందించారు. దాదాపు 1000మందికి పైగా భక్తులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రజనీకాంత్‌రెడ్డి, ఉదయ్‌కిరణ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి, తేజసాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**పులివెందుల రూరల్ :** పులివెందుల-కదిరి మార్గంలో కొలువైన శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయంలో చివరి శ్రావణ శనివారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు షరీఫ్ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో హాజరైన భక్తులకు భక్తజనానికి అన్నదానం నిర్వహించారు.

## అన్నదానాలలో కన్నా అన్నదానం గొప్పది



**వేంపల్లె, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :**

అన్ని దానాలలో కన్నా అన్నదానం గొప్పదని వేంపల్లె జడ్పీటీసీ సభ్యుడు ఎం.రవి కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శ్రావణమాసం నాల్గో శనివారం పురస్కరించుకుని వేంపల్లె బైపాస్‌రోడ్డులోని సాయిరజిత ఫిల్లింగ్ స్టేషన్ వద్ద మాజీ సర్పంచి రాధికారెడ్డి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి గండి క్షేత్రానికి భక్తులు నడుచుకుంటూ వస్తారని, వారి కోసం అన్నదానం ఏర్పాటు చేసినట్ల తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనరు చంద్ర ఓబుళరెడ్డి, రాష్ట్ర హజ్‌హౌస్ కమిటి డైరెక్టరు మునీర్, మండల యూత్ కన్వీనరు రవిశంకర్‌గౌడ్, మైనార్టి ప్రధాన కార్యదర్శి నిసార్‌బాషా, ఎంపీటీసీలు రాజ్‌కుమార్, కటిక చంద్రశేఖర్, బ్రహ్మయ్య, కోఆప్షన్ మెంబరు హసానయ్య, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## పచ్చని గ్రామాల్లో చిచ్చురేపుతున్న టీడీపీ నాయకులు



**పులివెందుల రూరల్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :**

పచ్చని గ్రామాల్లో టీడీపీ నాయకులు చిచ్చు రేపుతున్నారని వైకాపా నాయకులు అన్నారు. శనివారం పాత ఎమ్మెల్యే కార్యాలయంలో వైకాపా నాయకులు అంబకపల్లె నారాయణ, ఒ.రసూల్, చంద్రమౌళి, తదితరులు మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న అంబకపల్లె గ్రామంలో తమ స్వార్థ రాజకీయం కోసం ఫ్యాక్షనిజాన్ని టీడీపీ నాయకులు తెరలేపారన్నారు. గత 15ఏళ్లుగా అంబకపల్లెలో ఎలాంటి గొడవలు లేకుండా ప్రజలు ప్రశాంతంగా బతుకుతున్నారన్నారు. గతంలో దివంగత నేత వైఎస్ఆర్, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిల కారణంగా ఫ్యాక్షన్ వీడి అభివృద్ధి వైపు గ్రామస్థులు పయనిస్తున్నారన్నారు. ఒక రౌడీషీటర్ వివాహేతర సంబంధం కారణంగా రెండు కుటుంబాల గొడవ కారణంగా హత్య గావింబడితే దానికి రాజకీయ రంగు పులిమి నీచ రాజకీయాలకు తెరలేపిన టీడీపీ నాయకులకు మహిళలు అంటే గౌరవం లేదా అని వారు ప్రశ్నించారు. మహిళలు అంటే టీడీపీ నాయకులకు ఎప్పుడూ చిన్నచూపే కదా అన్నారు.

## నిమ్మనపల్లెలో పోలీస్‌బందోబస్తు



**నిమ్మనపల్లె, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :**

టిడిపి జాతీయ నాయకులు చంద్రబాబునాయుడు అరెస్టుతో నిమ్మనపల్లె మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. దీంతో టిడిపి నాయకులను గృహనిర్బంధం నిర్వహించారు. దీంతో ఎస్ఐ రామక్రిష్ణ బస్టాండు ప్రాంతాల్లో బందోబస్తు నిర్వహించారు.

# పక్కా ఆధారాలతోనే చంద్రబాబునాయుడు అరెస్టు

### ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

**పీలేరు, సెప్టెంబరు 9 ప్రభాతవార్తః**

మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడును సీఐడీ పక్కా ఆదారాలతోనే అరెస్టు చేసిందని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు వైసీపీ ప్రభుత్వం కక్షసాధింపుతో అరెస్టు చేయలేదని , జీఎస్టీ ఇంటిలిజెన్సు, ఐటీ, ఈడీ, సెబీ, వంటి ఏజెన్సీలు రెండున్నర ఏళ్ల సుదీర్ఘ కాలం పాటు విచారణ చేపట్టి పక్కా సాక్షాలతోనే చర్యలు చేపట్టిందన్నారు. రాష్ట్రంలోనే అతిపెద్ద కుంభకోణమని, మంత్రి వర్గాన్ని సైతం తప్పుదారి పట్టించి ఆఘమేఘాలపై జీవోలను జారీచేసి అక్రమాలకు పాల్పడినట్లు వెల్లడైందన్నారు. ఇది ఆషామాషీగా జరిగిన విచారణ కాదని కూలంకుషంగా ప్రతి అంశాన్ని విచారించి నమోదుచేసిన కేసు అన్నారు.

2014లో తెదేపా అధికారంలోకి వచ్చిన రెండు నెలలోనే ఈకుంభకోణం జరిగిందని, సీమెన్సు సంస్థతో చేసుకున్న ఒప్పందం ఒకలా ప్రభుత్వం జారీ చేసిన జీవో మరోకలా ఉందన్నారు. తమకు తాము తయారుచేసుకున్న అంచనా వేయాన్ని డీపీఆర్‌గా చూపిస్తూ స్కిల్ డెవలప్‌మెంటు కార్పోరేషన్ నుంచి ఒక నోట్ పెట్టి ఉన్నతాధికారుల శాఖాపరమైన ప్రక్రియతో సంబంధం లేకుండా స్పెషల్ ఐటమ్‌గా మంత్రి వర్గం దష్టికి తెచ్చి ఆమోదం పొందడం జరిగిందన్నారు. సీమెన్సు సంస్థ నుంచి రావాల్సిన గ్రాంటు ఇన్ ఎయిడ్ ఒక పైసా కూడా రాకుండాలనే ఐదు దఫాలుగా ప్రభుత్వం రూ.371 కోట్లు విడుదల చేయడం గమనార్హం అన్నారు. డబ్బు విడుదల చేసే సందర్భంగా ఆర్థిక శాఖ వారు కొర్రీలు పెడితే అప్పటి సీఎం చంద్రబాబునాయుడు స్వయంగా కల్పించుకుని ఆదేశాలు జారీ చేయడం తోనే ఆర్థిక కార్యదర్శి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఈఫైలు పై సంతకాలు చేసినట్లు విచారణలో వెల్లడైందన్నారు. ఈకుంభకోణం గురించి సీమెన్సు సంస్థ 164 సీఆర్‌సీ మేరకు వాంగ్మూలం కూడా ఇచ్చిందన్నారు. 70కి పైగా షెల్ కంపెనీల ద్వారా ఈనిధులు చేతులు మారాయన్నారు. 2017లో నే ఈవ్యవహారం బయటపడటంతో ఇందుకు సంబంధించిన నోట్ ఫైల్స్‌ను మాయం చేశారన్నారు. తప్పు చేస్తే ఎవరైనా చట్టానికి ఒక్కటేనని ఎంతటి వారైనా జైలుకు వెళ్లి శిక్ష అనుభవించాల్సిందేనన్నారు. ఈవ్యవహారంలో వైసీపీ ప్రభుత్వం చంద్రబాబుపై కక్షసాధింపుకు పాల్పడలేదన్నారు. ఈకేసులో ఇంకా మాజీ విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, ఆయన కుమారునికి కూడా అరెస్టు చేశారని, బాధ్యులైన వారందరిని అరెస్టు చేయాలని డిమాండు చేశారు. అంతేకాకుండా ప్రభుత్వ ఖజానా నుంచి దుర్వినియోగమైన ధనాన్ని రికవరీ చేయాలని కూడా డిమాండు చేశారు. తనపై ఎలాంటి అవినీతి మరకలేదని తాను నిఖార్సైన నిజాయతీ పరుడునని పదే పదే గొప్పలు చాటుకునే చంద్రబాబు నాయుడు నిజస్వరూపం బయటపడిందన్నారు. అవినీతికి పాల్పడిన స్కాంలో అడ్డంగా దొరికిపోయిన తరుణంలో తెదేపా వారు గగ్గోలు పెట్టిన ఉపయోగం లేదన్నారు. ఈసమావేశంలో పీలేరు నియోజకవర్గ పరిశీలకులు సహదేవరెడ్డి, సీనియర్ నాయకులు చింతల వివేకానందరెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, కలకడ సింగిల్ విండో అధ్యక్షులు వెంకటరమణారెడినడ్డ, నాయకులు సుబ్బారెడ్డి, కేశవరెడ్డి, రవి, రాయుడు, ఎల్వీ రమణ, ఆనంద, బావాజీ, మోహన్‌రాజా, బాబు తదితరులు పాల్గొన్నారు.

# అక్కడా...షుగర్, బీపి !

- పట్టణ వాసులతో పోటీ పడుతున్న గ్రామీణులు
- గ్రామీణ ప్రాంతాల్లోనూ షుగర్, బీపి వ్యాధిగ్రస్తులు అధికం
- తగ్గుతున్న వ్యాయామం-పెరుగుతున్న దురలవాట్లు





**రామసముద్రం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :**

షుగర్ వ్యాధి..కేవలం పనిలేకుండా కుర్చీలకు అంటుకుని సమయపాలన లేకుండా భోజనాలు చేస్తూ ఉండే పట్టణ ప్రాంతం వారికి మాత్రమే అధికంగా వచ్చే వ్యాధి అనే అపోహ ఇపుడు తొలగించుకోవాల్సిందే. ముఖ్యంగా పట్టణ ప్రాంతంలో ఉన్న షుగర్ వ్యాధిగ్రస్తుల సంఖ్యతో గ్రామీణ, రూరల్ ప్రాంత వాసులకు కూడా మేమేం తక్కువ తిన్నామంటూ పోటీపడుతున్నారు. ఈ షుగర్, బీపి వ్యాధులు దేశ వ్యాప్తంగా అద్యయనం చేయగా 30ఏళ్ళ పైబడిన వారిలో ఈ దీర్ఘకాల వ్యాధితో బాదపడుతున్న వారు అధికంగా ఉన్నారు. దీని ప్రకారం అన్నమయ్యజిల్లా రామసముద్రం గ్రామీణ ప్రాంతాల్లో గత ఏడాది మార్చి నుంచి ఈ ఏడాది జూన్ వరకు గ్రామీణ ప్రాంతాల్లో ఏఎన్ఎంల సర్వే చేయించారు. దీని ప్రకారం ఒక్క గ్రామీణ ప్రాంతంలోనే 30ఏళ్ళ పైబడిన ప్రజలు 20శాతం షుగర్‌వ్యాధితో, 28శాతానికిపైగా బీపి వ్యాధిన పడినట్లు లెక్కలు చెబుతున్నాయి. ఒకప్పుడు పట్టణ ప్రాంతాల్లో ఉన్న వారిలో ఈ దీర్ఘకాలిక వ్యాధులు అధికంగా ఉండేవని గ్రామీణులు అపోహలు పడేవారు. కూర్చొని తినడమే, శ్రమలేక అధికంగా బరువుపెరగడమో, సమయాభావం లేకుండా తినడమో చేయడం వల్ల ఇలాంటి దీర్ఘకాలిక వ్యాధులు వస్తాయన్న అపోహ గ్రామీణుల్లో అధికంగా ఉండేది. అయితే ఇప్పుడు గ్రామీణుల్లో కూడా దీర్ఘకాలిక వ్యాధిన పడుతున్నారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో 100మందిలో 30మందికి ఈవ్యాధికి కనపడుతోందని డాక్టర్లు నిర్వహించిన సర్వేలో తేలింది. పట్టణ ప్రాంతంతోపాటు గ్రామీణ ప్రాంత ప్రజలు షుగర్, బీపిల బారిన పడి ఉంటారని వైద్యఆరోగ్యశాఖ అధికారులు ఇప్పటికే ప్రాథమిక అంచనాకు వచ్చారు.

**తగ్గుతున్న వ్యాయామం - పెరుగుతున్న దురలవాట్లు :**

ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వారికి వ్యాయామం సహజసిద్ధంగా ఉండేది. కారణం రవాణా సౌకర్యాలు అందుబాటులో లేకపోవడం, పొలం పనులకు క్రమం తప్పకుండా వెళ్లడం, పశుపోషణ అన్నీ కలిపి వ్యాయామం తప్పనిసరి అయ్యేది. ప్రస్తుతం ఈ మూడు వారికి అందుబాటులోకి రావడంతో ఎక్కువమంది వ్యాయామానికి దూరం అవుతున్నారు. ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాల వారికి దురలవాట్లు తక్కువ ఉండేవి. వారికివి అందుబాటులోనూ ఉండేవి కావు. దీంతో ఆరోగ్యవంతులుగా ఉండేవారు. ప్రస్తుతం అన్ని రకాల దురలవాట్లకు అవసరమైన పానీయాలు వారికి పూర్తి అందుబాటులో ఉంటున్నాయి. వీటి ప్రభావం వారి ఆరోగ్యంపై పడిందని అంచాన వేస్తున్నారు. గ్రామీణ మహిళల్లో ఒకప్పుడు పనులు చేసుకునేందుకు ఎక్కువ అవకాశాలు ఉండేవి. వ్యవసాయం యాంత్రీకరణ, వంటకు అవసరమైన యాంత్రిక పరికరాలు అందుబాటులోకి రావడంతో వారిలో కూడా వ్యాయామం తగ్గి పట్టణ ప్రాంత వాసులకు వచ్చే దీర్ఘకాలిక వ్యాధులైన షుగర్, బీపిలు బారిన పడుతున్నట్లు తెలిసింది.

## గెవితిమ్మరాయ పూజల్లో మల్లెల పవన్‌కుమార్‌రెడ్డి



**రామసముద్రం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :**

శ్రావణమాసం సందర్భంగా మండలంలోని పలు ఆలయాలలో భక్తులు శ్రావణమాసం పూజలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. దిన్నిపల్లె సమీపంలో వెలసిన గెవితిమ్మరాయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామిని మల్లెల పవన్‌కుమార్‌రెడ్డి దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు బాగాపడి పంటలు పండి ప్రజలు సంతోషంగా ఉందని దేవున్ని కోరుకొన్నట్లు తెలిపారు. ప్రతి ఏడాది కొండపై దేవుని దర్శనంకోసం వచ్చే భక్తులకు అన్నదానం నిర్వహిస్తారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ రెడ్డిబాషా ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించడం జరిగినంది. శ్రీలక్ష్మి జనారద్ధనస్వామి ఆలయం, చెంబకూరులోని గట్లు వేంకటేశ్వరస్వామి ఆలయం, తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో వెలసిన వీరాంజనేయస్వామి ఆలయాల్లో భక్తులు అభిషేకాలు, నిర్వహించారు. తిరుమలరెడ్డిపల్లెలో వెలసిన ఆంజినేయస్వామికి చంద్రారెడ్డి, రవీంద్రారెడ్డి కుటుంబసభ్యులు స్వామికి పుష్పలంకరణలుచేసి అభిషేకం నిర్వహించారు. ఆలయ అర్చకులు కులశేఖర్ బట్టర్, అనీల్‌స్వామి స్వామివారనిని ప్రత్యేక పుష్పాలతో అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. స్వామిని దర్శనం చేసుకొన్నా మండల నాయకులు జడ్పిటిసి సిహెచ్ రామచంద్రారెడ్డి, కొండూరు శ్రీనాథ్‌రెడ్డి, నరేంద్ర తిమ్మయ్య, మురళి, రాజు, రమాదేవి, పాపిరెడ్డి, స్వామిని దర్వనం చేసుకొన్నారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## ముగ్గురాయిని రికవరీ చేయించండి



**ఓబులవారిపల్లె, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:**

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మంగంపేట ఏపీఎండీసీ సంస్థలో పనిచేస్తున్న కొందరు అధికారులు చిరుద్యోగులు మధ్య లోపాయికారి ఒప్పందాలు కుదుర్చుకొని సంస్థ నుంచి అక్రమంగా వేల టన్నుల ముగ్గురాయిని అక్రమంగా తరలించి సంస్థకు కోట్లాది రూపాయలు నష్టం కలిగించిన బడా బాబుల హస్తం ఉందని ఆరోపణలున్నాయి. అయినా పెద్ద చేపలను వదిలేసి చిన్న చేపలపై చర్యలు తీసుకోవాలని పలువురు కార్మిక, నాయకులు పలుమార్లు అధికారులకు విన్నవించినా తూతూ మంత్రం పరిశీలనను జరిపి కేసులు నమోదు చేశారని పెద్ద అధికారులను వదిలి చిరుద్యోగులను బలి చేశారన్న ఆరోపణలు మెండుగా ఉన్నాయి. దాదాపు వేల టన్నుల అక్రమార్జనకు తెర లేపినట్లు తెలిసినా కొంత మంది రాజకీయ నాయకులు ఒత్తిళ్లకు తలొగ్గి కొంత మంది పేర్లను గోప్యంగా ఉంచారని అభియోగాలు లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని అక్రమంగా తరలిన ముగ్గురాయిని రికవరీ చేయాలని పలువురు అధికారులను కోరుతున్నారు.

## ప్రధానోపాధ్యాయులు విద్యాప్రమాణాల పెంపునకు కృషి చేయాలి

### ఐఏఎస్ పీడి శ్రీనివాసులు




**కురబలకోట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :**

ప్రధానోపాధ్యాయులు అన్ని విధాలుగా పాఠశాలల్లో తల్లిదండ్రుల సహకారంతో విద్యాప్రమాణాల పెంపుకు కృషి చేయాలని రాష్ట్ర ఐఏఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు అన్నారు. ప్రధానోపాధ్యాయుల 8వ బ్యాచ్‌కు గోల్డన్‌వ్యాలీ కళాశాలలో నిర్వహిస్తున్న నాయకత్వ లక్షణాలపై శిక్షణా తరగతుల్లో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని విద్యార్థులకు చదవడం, రాయడం, గణితంలో చతిర్విద ప్రక్రియలో ప్రతి విద్యార్థి స్వయంగా నిర్వహించేటట్లు హెచ్‌ఎంలు కృషి చేయాలన్నారు. ఏపి ప్రభుత్వం విద్యారంగానికి ఎక్కువ ప్రాధాన్యత కల్పించిందని పాఠశాలల్లో విద్యాసామర్థ్యాల పెంపుపై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని అన్నారు. హెచ్‌ఎంలు చిత్తశుద్ధితో పనిచేసి విద్యారంగం అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె డివైఈఓ క్రిష్ణప్ప, ఎంఈఓ ద్వారకనాథ్, శ్రీనివాసులు, రాజగోపాల్, ప్రభాకర్‌రెడ్డి, నాగసుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మెడిటేషన్‌పై అవగాహన కార్యక్రమం

**కడప ఎడ్యుకేషన్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:**

నిహార్ మల్టీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లోని యువతకు బ్రహ్మకుమారీస్ మెడిటేషన్‌పై అవగాహన కల్పించారు. ఓం శాంతి నగర్ నుంచి విచ్చేసిన అక్కయ్యలు ఆర్ట్ ఆఫ్ పాజిటీవ్ థింకింగ్ గురించి ప్రసంగిస్తూ మనసులో సకరాత్మక చింతనను, ఏకాగ్రతను పెంచుకోవడానికి మెడిటేషన్ ఎలా ఉపయోగపడుతుందో తెలిపారు. మనం ఎలాంటి సంకల్పం చేసానతమో అలానే తయారవుతాం. అనే ఫార్ములాను సదా గుర్తుంచుకొని ప్రతి రోజు ఉదయమే కొంత సమయాన్ని కేటాయించి మనసులో స్వయం కొరకు, మన భవిష్యత్తుకోసం శ్రేష్ట ఆలోచనను చేయమని ప్రాక్టికల్‌గా మెడిటేషన్ అభ్యసనం కూడా చేయించారు. ఈ కార్యక్రమంలో నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ ప్రతినిధులు తేజ, కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

## కలికిరిలో ఇద్దరు టీడీపీ నేతలు హౌస్ అరెస్ట్

**కలికిరి, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:**



మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అరెస్టు సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లా స్థాయి అధికారుల ఆదేశాల మేరకు కలికిరి సర్పంచ్ రెడ్డివారి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని అదే విధంగా కలికిరి మండలం టీడీపీ అధ్యక్షుడు నిజాముద్దీన్‌ను శనివారం ఉదయం కలికిరి ఎస్సై ఎస్.కె.రహీముల్లా హౌస్ అరెస్ట్ చేశారు. టీడీపీ నాయకులు మండలంలో ఎలాంటి నిరసనలకు పాల్పడి శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఎస్సై తన సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. దీంతో మండలంలో ఎలాంటి నిరసన కార్యక్రమాలు జరగకుండా ప్రశాంత వాతావరణం నెలకొంది.

## డిపో కే పరిమితమైన ఆర్టీసీ బస్సులు

**పీలేరు, సెప్టెంబరు 9 ప్రభాతవార్తః**

తెల్లవారుజామున 5గంటల నుంచి కొనసాగుతున్న ప్రధాన తెదేపా శ్రేణులు హౌస్ అరెస్టు లు చేయడంతో రైల్వే స్టేషన్లు, బస్టాండ్ ప్రధాన కూడళ్ల వద్ద పోలీసులు భారీగా మోహరించారు. చంద్రబాబునాయుడును అరెస్టు చేస్తే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టం చేసిన పోలీసు బందోబస్తు, నియోజకవర్గస్థాయిలో మండల అధ్యక్ష కార్యదర్శులు ముఖ్యమైన తెదేపా నేతలు అరెస్టులు, పట్టణ ప్రాంతాల్లో భద్రత మరింత కట్టుదిట్టం చేశారు. పీలేరులో బాబురెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, గుర్రంకొండ, జగదీష్, కలికిరి నిజాపీలేరు నియోజకవర్గంలోని కేవి.పల్లె మండలంలో తెదేపా నాయకులు దనుంజయ, బాబు, రాజశేఖర్‌నాయుడులను గహ నిర్భంధం చేసిన పోలీసులు ఇంటి వద్ద పోలీసుల పహారా నిర్వహించారు.

## ఆరోగ్య పరిరక్షణకే వైదేహిచే వైద్యశిబిరం

### ఎమ్మెల్యే నవాజ్‌బాషా



**మదనపల్లె, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :**

ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకే బెంగుళూరుకు చెందిన వైదేహి కార్డియాలజి సెంటర్, హస్పిటల్ వైద్యులతో వైద్యశిబిరం నిర్వహించినట్లు ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. శనివారం పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో వైదేహి హాస్పిటల్ వారిచే గుండెజబ్బుల సమస్యలకు సంబంధించి వైద్యశిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఎక్కువుగా గుండెజబ్బులతో భాదపడుతున్నారని వారికి మెరుగైన వైద్యం అందించేందుకు వైదేహి ఆసుపత్రి వారు ఈ శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. పట్టణ వాసులు ఈ శిబిరంలో చికిత్సలు పొంది మెరుగైన శస్త్ర చికిత్సలతో ఆరోగ్యంగా ఉండాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య పరిరక్షణ కోసం పెద్దపీట వేశారన్నారు. దివంగతనేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ పథకాన్ని కూడా ప్రవేశపెట్టారన్నారు. వందలాది మంది ప్రజలు ఈ శిబిరంలో వైద్యచికిత్సలు పొందారు. ఈకార్యక్రమంలో వైదేహి ఆసుపత్రి వైద్యులు దుర్గాప్రసాద్, డిఎస్‌పి కేశప్ప, మార్కెట్‌యార్డు డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## వాల్మీకి గర్జన సభను విజయవంతం చేయండి

### అద్యక్షులు పులి శ్రీనివాసులు



**మదనపల్లె, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :**

వాల్మీకి ఎస్‌టి పునరుద్దరణకోసం అక్టోబర్ 8న జరిగే వాల్మీకి గర్జన బహిరంగసభను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి శ్రీనివాసులు తెలిపారు. శనివారం కురబలకోట మండలం తెట్టు సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి వాల్మీకనాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి గర్జన సమావేశ కార్యాచరణ కోసం తంబళ్ళపల్లె, మదనపల్లె, పుంగనూరు, వాయల్పాడు, పలమనేరు నియోజకవర్గాల నుంచి వాల్మీకులు పెద్దసంఖ్యలో పాలొని సభ జయప్రదం కోసం కమిటీని వేసుకోవడం జరిగిందన్నారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహించే ఈ సభకు మేధావులు, మహిళలు, యువత, కర్షకులు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ, శ్రీనివాసులు, మధుబాబు, గ్యాస్‌రమణ, నరసింహులు, గంగాధర్, వెంకటేష్, సురేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు అరెస్టు అప్రజాస్వామికం



**రామసముద్రం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టు అక్రమం అంటూ మండల టిడిపి అధ్యక్షులు విజయకుమార్‌గౌడు తెలిపారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా శనివారం ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం చేస్తున్న దాష్టికాన్ని ప్రజలు విపక్ష నాయకులు అందరూ గమనిస్తున్నారన్నారు. రెండు రోజుల క్రితం ప్రతిపక్ష నాయకులు చంద్రబాబునాయుడు నన్ను కూడా అరెస్టు చేసే అవకాశం ఉందని అన్నారంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఏ విధంగా ఉన్నాయో అర్థమవుతోందన్నారు. 14సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి ప్రతిపక్ష పార్టీ అధ్యక్షులు అయిన చంద్రబాబును సరైన ఎఫ్ఐఆర్ లేకుండా స్కాం జరిగింది అంటూ అర్థరాత్రి అరెస్టు చేయడం అక్రమం అన్నారు. అల్లరు జరుగుతాయని నెపంతో మండల నాయకులను ముందస్తు హౌస్ అరెస్టులుచేసి పోలీస్‌స్టేషన్‌లో నిర్బందించడం సమంజసంగా లేదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాజేష్, చెంగారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కొండూరు నారాయణరెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, ప్రదీఫ్‌రెడ్డి, వేణుగోపాల్, క్రిష్ణప్ప, గోపాలక్రిష్ణ, మాజీ సర్పంచ్ క్రిష్ణంరాఉ, బోయరమణప్ప, జిల్లా టిడిపి మైనార్టీ నాయకులు అల్తాప్, శివ, కిట్టా, సలీం, చంద్రప్ప, అశోక్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## వారెంట్ లేకుండా అరెస్టు చేయడం అన్యాయం

**కడప ఎడ్యుకేషన్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:**

ఏపీ మాజీ సీఎం చంద్రబాబునాయుడు తెల్లవారుజామున 3.15 గంటలకు అర్ధంతరంగా ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, కోర్టు అరెస్టు వారెంట్ లేకుండా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నట్లు రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జానకీరాంలు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అదే విధంగా దేశంలో జీ20 సదస్సులో భారత్ - ప్రజాస్వామ్య తల్లి అని గొప్పలు చెప్పుకుంటున్న తరుణంలో ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నిస్తూ అక్రమ అరెస్టులకు పాల్పడుతున్న ఏపీ ప్రభుత్వం ప్రశ్నిస్తున్న గొంతులను అనగదొక్కడం ఏంటని ప్రశ్నించారు. చంద్రబాబునాయుడును గత అర్థరాత్రి నంద్యాలలో ఆయన వసతిపై దాడి చేసి జనాన్ని భయభ్రాంతులకు గురి చేసి, తెల్లవారుజామున అరెస్టు చేయడం ముమ్మాటికి రాజకీయ కక్ష సాధింపు చర్య అని వారన్నారు. మాజీ సీఎం ప్రధాన ప్రతిపక్ష నేత జిల్లాల పర్యటనలో భాగంగా నంద్యాలలో ఉన్నప్పుడు అరెస్టు చేసిన తీరు తీవ్ర అభ్యంతరకరం. ఈ అరెస్టును రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ ఆర్ఎస్‌పీ రాష్ట్రంగా తెలిపారు. చంద్రబాబును తక్షణమే విడిచిపెట్టి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో జరిగిన అవినీతి ఆరోపణలపై నిష్పక్షపాతంగా చట్టబద్ధంగా విచారణ జరపాలని ఆర్ఎస్పీగా కోరుతున్నామన్నారు.

## సిరిపురిలో అరుదైన ఘటన



ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా ప్రొద్దుటూరు పట్టణంలోని ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలులో భాగంగా అనిబిసెంట్ పురపాలక ఉన్నత పాఠశాల ఆవరణంలో రాములోరు నడయాడిన ముక్తిస్థలి, అగస్త్యేశ్వరుడు కొలువు దీరిన పుణ్యభూమి వాసవాంబ వెలసిన ధన్యభూమి, సకల కళలకు ఆలవాలమైన కళామతల్లి ఆశీస్సులు పొందిన పసిడిపురిలో నామాల జగన్మోహన్ రెడ్డి సబిత దంపతుల కుమార్తె కుమారి హర్షితారెడ్డిని భగవద్గీత (పరమ పవిత్రమైన శ్రీకృష్ణ భగవానుడు ఉపదేశించిన సమస్తమానవాళి జ్ఞాన సముపార్జనకు, ధార్మిక జీవన గమనమునకు, ఆధ్యాత్మిక చింతనా స్వభావమునకు, మనిషి మనిషిగా తీర్చిదిద్ద బరుటకు ఉపయుక్తమైన) గ్రంథములను నాటి నుండి నేటి వరకు యావత్ భారతావనిలో కనీవినీ ఎరుగని రీతిలో తులాభారం వేలాది మంది భక్తజన సందోహం సమక్షంలో నిర్వహించడం జన్మ జన్మల పుణ్యఫలంగా భావిస్తున్నామని నామాల జగన్మోహన్ రెడ్డి సబిత దంపతులు తెలియజేశారు. ఈ మహత్తర కార్యక్రమం మన ప్రొద్దుటూరులో జరగడం అభినందనీయమని ఇస్కాన్ సభ్యులు, హర్షితారెడ్డి కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, పుర ప్రముఖులు, శివోహం అన్నప్రసాద సేవాసంఘం అధ్యక్షులు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి మరియు సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## చంద్రబాబునాయుడు అరెస్టు అప్రజాస్వామికం



కురబలకోట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :

టిడిపి జాతీయ నాయకులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టు అప్రజాస్వామికం అని రాజంపేట పార్లమెంటరీ బిసిసెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్ అన్నారు. శనివారం ఆయనను హౌస్ అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించి నిర్బందించారు. సిఐడి పోలీసులు ఆధారాలు లేకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్టు చేయడం సబబు కాదన్నారు. ఇలాంటి అరెస్టులకు ప్రభుత్వం పాల్పడడం వల్ల చంద్రబాబు ప్రతిష్టకు ఏమీ నష్టం వాటిల్లదన్నారు. ప్రజలే వైసిపికి బుద్ధి చెప్పేందుకు సమయం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. మండలంలో చంద్రబాబు అరెస్టుతో ఎలాంటి సంఘటనలు జరగకుండా ముదివేడు ఎస్ఐ ముబీనాతాజ్ బందోబస్తు నిర్వహించారు.

## కడపలో ఓట్ల పరిశీలన జరిగేదెన్నడు

### – శ్రద్ధ చూపని బీఎల్ఓలు

### సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:

కడప నగరంలో చాలా మంది ఓటర్ల ఓట్లు జాబితాలో లేనట్లు తన దృష్టికి తెలియ వచ్చిందని, నగరంలో అసలు ఓట్ల పరిశీలన జరుగుతుందా అనే అనుమానాన్ని సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ వ్యక్తపరిచారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముఖేష్ మీనా జూన్ నెలలో విడుదల చేసిన ప్రకటనలో జులై 20వ తేదీ నుంచి బూతు లెవెల్ అధికారులు ప్రతి ఇంటి వద్దకు ఓట్ల పరిశీలన చేస్తారని తెలిపారని గుర్తు చేశారు. జులై. ఆగస్టు పోయి సెప్టెంబరు జరుగుతున్నా బీఎల్ఓల జాడ కానరాలేదన్నారు. ఓట్ల పరిశీలన గురించి కడపలో ఏ రాజకీయ పార్టీ శ్రద్ధ వహించడం లేదన్నారు. కడప నగరంలో దాదాపు 2.35వేల ఓట్లు ఉన్నన్ని అందులో ముస్లిం మైనార్టీ ఓట్లు లక్ష ఉంటాయన్నారు. ఓట్ల జాబితా తీసుకొని చాలా మంది ప్రైవేటు వ్యక్తులు తిరుగుతున్నారన్నారు. వారు ఎవరు ఏమిటో తెలియడం లేదన్నారు. నగరంలో 50 డివిజన్లు ఉన్నాయని గతంలో టీచర్లు, అంగన్‌వాడీ వర్కర్లు ఓట్ల పరిశీలనకు వచ్చేవారని వారు ఓట్ల గురించి అడిగి మరీ తెలుసుకునేవారన్నారు. నగరంలో ముస్లిం మైనార్టీ ఓట్లు ఎక్కువగా గల్లంతైనట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. జిల్లా ఎన్నికల అధికారి స్పందించి కడప నగరంలో బీఎల్ఓల పనితీరుపై దృష్టి సారించి ఓట్ల పరిశీలన జరపాలని కోరారు.

## విద్యార్థుల్లో శాస్త్రీయ భావనలు రూపొందించాలి



దువ్వూరు, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:

మండల పరిధిలోని పుల్లారెడ్డిపేటలో ఉన్న శ్రీకస్తూర్బా బాలికల విద్యాలయంలో శనివారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జేవీకే జాతీయ ఉపాధ్యక్షుడు ఏవీ రమణయ్య మాట్లాడుతూ చదువుతో పాటు శాస్త్రీయ అంశాలను నిత్యజీవితంలో ఆచరించాలన్నారు. ప్రపంచంలో మంత్రాలు లేవని, మహిమ ల చాటున దాగిన రహస్యాలను ప్రదర్శన ద్వారా విద్యార్థులకు జిల్లా అధ్యక్షుడు హరేరాం వివరించారు. సమాజానికి అవసరమైన అనేక పనులు చేయడానికి విద్యార్థుల నుంచే నిపుణులు తయారు కావాలని మంచి అలవాట్లు సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థులు అవగాహన కలిగిఉండాలన్నారు. కార్యక్రమంలో జిల్లా బుద్ధిక్ సొసైటీ అధ్యక్షుడు అజయ్‌బాబు, సావిత్రి, పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టు పిరికిపంద చర్య : రెడ్డప్పరెడ్డి

తంబళ్లపల్లె, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:

మాజీ సీఎం తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేయడం పిరికిపంద చర్యగా తెదేపా మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి విమర్శించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ సీఎం చంద్రబాబు, మాజీ మంత్రి లోకేష్ యాత్రలకు వస్తున్న ప్రజాధరణ చూసి ఓర్వలేని వైకాపా నాయకులు చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. వైకాంపా నాయకుల్లో జనాధరణ కోల్పోయి ఓడిపోతామని భయంతో తెదేపా నాయకులపై దౌర్జన్యాలు, రాళ్ల దాడులు, హత్య రాజకీయాలు చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. వైకాపా నాయకులు ఎన్ని అక్రమ కేసులు బనాయించినా మా నాయకుడు చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయట పడడం ఖాయమని రాబోయే ఎన్నికల్లో ఈ అరాచక వైకాపా పాలనకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఈ సమీక్షలో మండల తెదేపా మహిళా నేత సిద్ధమ్మ, తెలుగు యువత అధ్యక్షుడు గంగరాజు, తెదేపా సీనియర్ నాయకులు సోమశేఖర్, సురేంద్ర పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

### కలెక్టర్ విజయ్‌రామరాజు

కడప సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

ఇప్పటికే ఈ పథకానికి సంబంధించి పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఇంప్లిమెంటేషన్ కమిటీ మీటింగ్ ద్వారా సంబంధిత అధికారులకు వివరించడం జరిగిందన్నారు. జిల్లా పరిశ్రమల శాఖ నోడల్ ఏజెన్సీగా ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ పథకంలో భాగంగా అర్హులైన 18 రకాల చేతివృత్తిదారులకు ఆయా వృత్తుల్లో ఆధునిక నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇవ్వడంతో పాటు.. వారికి అవసరమైన ఆధునిక పనిముట్లను సరఫరా చేయడం జరుగుతుందన్నారు. అలాగే బ్యాంకుల నుండి రుణ సదుపాయం, మార్కెటింగ్ సౌకర్యం కల్పించడంలో సహాయ సహకారం అందివ్వడం జరుగుతుందన్నారు. ఈ పథకానికి.. వడ్రంగి, పడవల తయారీ, కుమ్మరి, ఆయుధాల తయారీ, సుత్తి, ఇతర పనిముట్ల తయారీ, తాళాల మరమ్మతులు, శిల్ప కళాకారులు, స్వర్ణకారులు, కుమ్మర్లు, చెప్పులు కుట్టే వారు, తాపీ పనిచేసేవారు, బుట్టలు, చాపలు చీపుర్లు, బొమ్మలు తయారు చేసేవారు, కురకులు పూలదండలు అల్లేవారు, బట్టలు ఉతికే రజకులు, బట్టలు కుట్టే దర్జీలు, చేపల వలల తయారీదారులు.. ఇలా 18 రకాల చేతివృత్తిదార్లు అర్హులని తెలిపారు. 5% వడ్డీకే రూ.3 లక్షల మేరా రుణం సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లాలో అర్హతలు ఉన్నవారు పీఎం విశ్వకర్మ యోజనకు దరఖాస్తు చేసుకోవాలని, వారికి సర్టిఫికెట్ తోపాటు గుర్తింపు కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతేకాక రూ.15 వేల విలువ గల పనిముట్లను రాయితీపై అందిస్తారన్నారు. శిక్షణ సమయంలో రోజుకు రూ.500 చెల్లించడంతోపాటు ఉచితంగా భోజనం, వసతి సౌకర్యం కల్పిస్తారన్నారు. అర్హత కలిగిన వారికి తొలి విడత వ్యాపార వృద్ధి కోసం రూ. లక్ష రుణం కూడా ఇస్తారన్నారు. ఈ మొత్తాన్ని తీర్చాక రెండో విడతగా హామీ లేకుండానే రూ.2 లక్షలు రుణం 5% వడ్డీకే లభిస్తుందన్నారు. పీఎం విశ్వకర్మ యోజనకు 18 ఏళ్లు నిండి కుటుంబ వృత్తిగా ఉన్న వృత్తిదారులు అర్హులు. కుటుంబంలో ఒకరికే అవకాశం ఉంటుందని, కుటుంబంలో ఒక్కరు కూడా ప్రభుత్వ ఉద్యోగం ఉండకూడదన్నారు. గత ఐదేళ్లలో ఏ ఇతర పథకం కింద రుణం పొంది బాకీ ఉండకూడదన్నారు. అర్హులైన వారు సమీప గ్రామ, వార్డు సచివాలయాల్లోని కామన్ సర్వీస్ సెంటర్లలో ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చని.. దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, మొబైల్ నంబర్, బ్యాంకు పాస్ పుస్తకం, రేషన్ కార్డు డాక్యుమెంట్లను, సమర్పించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకర్లు ఈ పథకంపై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు.

## ఆర్థికవేత్తను జైలుకు పంపడమా? : పంతగాని నరసింహప్రసాద్



రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఆర్థికవేత్తగా పేరొందిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఒక కక్ష్య కట్టుకుని పథకం ప్రకారమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అరెస్ట్ చేయించారని రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ యువ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్ అన్నారు. శనివారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అరెస్ట్ చేసే సమాచారాన్ని తెలుసుకున్న నరసింహప్రసాద్ శనివారం తెల్లవారుజామునే రైల్వేకోడూరుకు వస్తున్న నేపథ్యంలో స్థానిక బాలుపల్లె చెక్‌పోస్టు వద్ద ఎస్ఐ మోహన్‌కుమార్‌గౌడ్ అదుపులోకి తీసుకుని స్థానిక పోలీసుస్టేషన్‌లోకి తరలించారు. అదేవిధంగా రాష్ట్ర తెలుగు యువత నాయకులు బొక్కసం సునీల్ నేతృత్వంలో స్థానిక పోలీసుస్టేషన్ ముందు భాగాన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి పంతగాని నరసింహప్రసాద్‌ను విడుదల చేయాలని, ముఖ్యమంత్రి డౌన్ డౌన్ అంటూ అక్కడికి వచ్చిన తెలుగు యువత కార్యకర్తలతో నినాదాలు చేశారు. అనంతరం పంతగాని నరసింహప్రసాద్ మాట్లాడుతూ బూత భవిష్యత్ వర్తమానానికి తమ నాయకుడు చంద్రబాబునాయుడు గొప్ప విశేష రాజకీయ ప్రజ్ఞశాలి అని అటువంటి నాయకుడిని వైసిపి ప్రభుత్వం కక్ష్యపూరితంగా కేసుల్లో ఇరికించి అరెస్ట్ చేయడం వైసిపి ప్రభుత్వానికి సిగ్గుచేటు అని అన్నారు. ఇప్పటికే నారా చంద్రబాబునాయుడు, మాజీ మంత్రి నారా లోకేష్ చేపట్టిన యాత్రలతో రాష్ట్ర ప్రజలు కనువిప్పు కలిగారని భవిష్యత్తులో ఎప్పుడు ఎన్నికలు జరిగినా తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావడం తథ్యమని అన్నారు. అదేవిధంగా తెలుగుదేశంపార్టీ కార్యాలయం ముందు తెలుగుదేశంపార్టీ శ్రేణులు టైర్లు కాల్చి దాదాపు గంటపాటు ట్రాఫిక్‌ను నిర్బంధించారు.

## రూ.5కోట్లతో మున్సిపల్ కొత్త భవన కార్యాలయం

### జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, ఎమ్మెల్యే నవాజ్‌బాషా



మదనపల్లె, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లాలోనే సెలక్షన్‌గ్రేడ్ మున్సిపాలిటిగా ఉన్న మదనపల్లె మున్సిపల్ కార్యాలయ కొత్త భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.5కోట్లు మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, ఎమ్మెల్యే నవాజ్‌బాషాలు తెలిపారు. శనివారం వీరు మదనపల్లె మున్సిపల్ కార్యాలయ భవనాన్ని, సిఎల్ఆర్సి భవనాన్ని, పుంగనూరు బైపాస్‌రోడ్డులో ఉన్న స్థలాలను పరిశీలించారు. భవన నిర్మాణానికి కావాల్సిన స్థలాన్ని రెవెన్యూ అధికారులతో కలసి పరిశీలించారు. తాత్కాలికంగా ప్రస్తుత మున్సిపల్ కార్యాలయ భవనాన్ని సిఎల్ఆర్సి భవనంలోకి మార్చేందుకు వీరు పరిశీలించారు. త్వరలోనే మున్సిపల్ పక్కా భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. భవన నిర్మాణానికి కావాల్సిన టెండర్లు కూడా పూర్తి అయ్యాయన్నారు. ఎన్నో ఏళ్ళుగా కొత్త భవనం లేక పాత భవనంలోనే మున్సిపల్ కార్యాలయ పరిపాలన సాగుతోంది. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఎంఎస్.మురళి, డిఎల్‌డిఓ లక్ష్మీపతి, మున్సిపల్ కమీషనర్ ప్రమీల, తహశీల్దార్ మహబూబ్‌చాంద్, టిపిఓ, సర్వేయర్లు, వైసిపి నాయకులు మార్కెట్‌యార్డు డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు అరెస్టు అక్రమం

### జనసేన నాయకులు రాందాస్‌చౌదరి

మదనపల్లె, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టు అక్రమం అంటూ జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్‌చౌదరి తెలిపారు. శనివారం ఆయన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం చేస్తున్న దాష్టికాన్ని ప్రజలు విపక్ష నాయకులు అందరూ గమనిస్తున్నారన్నారు. రెండు రోజుల క్రితం ప్రతిపక్ష నాయకులు చంద్రబాబునాయుడు నన్ను కూడా అరెస్టు చేసే అవకాశం ఉందని అన్నారంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఏ విధంగా ఉన్నాయో అర్థమవుతోందన్నారు. 14సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి ప్రతిపక్ష పార్టీ అధ్యక్షులు అయిన చంద్రబాబును సరైన ఎఫ్ఐఆర్ లేకుండా స్కాం జరిగింది అంటూ అర్థరాత్రి అరెస్టు చేయడం అక్రమం అన్నారు. జనసేన పార్టీ ఈ అరెస్టును పూర్తిగా ఖండిస్తోందన్నారు. టిడిపి, సిపిఐ, సిపిఎం, బిజెపి నాయకులకు, కార్యకర్తలు ఎవరైనా అక్రమ కేసులు ఉంటే వారికి సంఘీబావం



తెలిపి తోడుగా ఉంటామన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు జంగాల శివరామ్, లక్ష్మీపతి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనలు - బంద్‌లు



నందలూరు, సెప్టెంబరు 9 ప్రభాతవార్త

### బస్టాండు కూడలిలో రోడ్డుపై బైఠాయించిన నాయకులు

### టిడిపి నాయకులను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలింపు

నందలూరు మండల టిడిపి నాయకులు తమ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును అక్రమ అరెస్ట్ చేశారని కడప - రేణిగుంట జాతీయ రహదారిపై భైటాయించారు. రోడ్డుకు ఇరువైపులా వాహనాలు ఆగిపోకుండా పోలీసులు టిడిపి నాయకులను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలీసుస్టేషన్‌లో టిడిపి నాయకులను నిర్బంధించి ఉంచడం ఎంతవరకు సబబు అని ఆయన అన్నారు. సమస్యలపై గళం విప్పితే వారిపై అక్రమ కేసులు పెట్టడం సరైన పద్ధతి కాదని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబునాయుడును విడుదల చేయాలని లేనిపక్షంలో మేము ఎంతకైనా తెగింపుగా ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న ఈ అరాచక పాలనకు త్వరలోనే ప్రజలు అంతముందిస్తారని తెలిసిన ప్రభుత్వం ప్రతిపక్షాల పైన ఇటువంటి కుట్రలు చేస్తుందని దీనిని అందరూ గమనిస్తున్నారని, ఓట్లు ద్వారా సరైన నిర్ణయం తీసుకుని ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. నారా లోకేష్, చంద్రబాబునాయుడులు చేస్తున్న యాత్రలకు ప్రజల నుంచి వస్తున్న స్పందనను గమనించిన ఈ ప్రభుత్వం ఇటిటువంటి అరెస్టులతో భయపెట్టాలని చూస్తుందని అరెస్టుతో ఉద్యమాలు నిజాలను ఆపలేరని చేతనైతే అభివృద్ధి, సంక్షేమంపైన దృష్టి పెట్టాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## చంద్రబాబు అరెస్ట్ అక్రమం..

జమ్మలమడుగు, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:

తెదేపా జాతీయ అధ్యక్షులు, మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు అరెస్టు అన్యాయమని తెదేపా నియోజకవర్గ జమ్మలమడుగు ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన తెదేపా నాయకులు, కార్యకర్తలు తెదేపా కార్యాలయం నుంచి గాంధీ బొమ్మ సర్కిల్, గవర్నవమెంటు ఆసుపత్రి మీదుగా తిరిగి తెదేపా కార్యాలయం వరకు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శివనాథ్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, క్లస్టరు, యూనిట్, మండల, గ్రామ వార్డు కార్యవర్గ సభ్యులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు, దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.



## ప్రజల్లో ఉన్న ఆదరణను చూసి తట్టుకోలేకే చంద్రబాబు అక్రమ అరెస్టు

బద్వేల్ సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక ఏదో ఒకటి చేయాలని సాకుతో అక్రమంగా అరెస్టు చేయడం దురదృష్టకరం అని తెలుగుదేశం యువనేత రితిష్ రెడ్డి అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసిస్తూ పట్టణంలో నిరసన ర్యాలీ తెలుపుతూ అనంతరం పోలీస్ స్టేషన్లో నిరసన తెలిపారు. మొదటగా పోలీసులు యువనేత రితేష్ రెడ్డి ఇంటికి వెళ్లి హౌస్ అరెస్ట్ చేసినప్పటికీ పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు పాల్గొనడంతో ఏదో విధంగా నిరసన తెలపాలని ఉద్దేశంతో పోలీసులు కన్నుగప్పి రోడ్డు మీదకు వచ్చారు. నాలుగు రోడ్ల కూడలి లో నాయకులు నిరసన తెలిపారు. పోలీసులు వారిని అరెస్ట్ చేసి స్టేషన్ తరలించారు. కొంతమంది నాలుగు రోడ్ల కూడలి నుంచి ర్యాలీగా పోలీసులు వచ్చారు. పోలీస్ స్టేషన్ లోనే సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. సందర్భంగా యువనేత రితీష్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబుకు ప్రజల్లో రోజురోజుకీ ఆదరణ పెరిగిపోతుంది అన్నారు. ఇది జీర్ణించుకోలేని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చంద్రబాబును ఏదో ఒకటి చేయాలని ఉద్దేశంతో ఎప్పుడో స్కిల్ డెవలప్మెంట్ లో ఏదో జరిగిందని ఎన్ని సంవత్సరాల తర్వాత నేడు అక్రమ రక్షణ చూపించడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఎన్నికల దగ్గర పడుతున్నాయని ప్రజల్లో చంద్రబాబు కు ఆదరణ పెరిగిపోతుందని కక్షతోనే ఈ అక్రమ అరెస్ట కు పాల్పడ్డారన్నారు. ఎప్పటికైనా నిజమే తెలుస్తుందని ఈరోజు కక్షతో అక్రమ అరెస్టు చేసిన చంద్రబాబు బయటకు వస్తారని తర్వాత ప్రజలే వారి బుద్ధి చెప్తారు అన్నారు. అక్రమ అరెస్ట్ పాల్పడుతున్న ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. చంద్రబాబు ఏదో విధంగా జైలుకు పంపాలని కక్షతోనే ప్రభుత్వం ఈ అరెస్టు పాల్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో కోన సముద్రం రామచంద్రారెడ్డి, నరసింహనాయుడు, కొంకలరాంబాబు, రంతు గోపాల్, ఝాన్సీ, కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, బిగ్ బాస్, లకిడి విజయభాస్కర్, విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్ఎం భాష, జహంగీర్ భాష, రవి కుమార్ రెడ్డి, ఏవో సుధాకర్ రెడ్డి, మరియు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పాలకొండరాయస్వామి దేవస్థానంలో శివకోటిరెడ్డి అన్నదానం

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:

శ్రావణమాసం సందర్భంగా 4వ శనివారం పాలకొండరాయ స్వామి దేవస్థానంలో కడప నగరం 12వ డివిజన్ కార్పొరేటర్ సానపరెడ్డి శివకోటిరెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది. 5వేల మందికి పైగా భక్తులు అన్నప్రసాదాన్ని వినియోగించుకున్నారు. కడప నగరం పుట్లంపల్లి పల్లె పరిధిలోని రిమ్స్ సమీపంలో ఉన్న పాలకొండరాయ దేవస్థానంలో 4వ శనివారం పాలకొండరాయ స్వామికి ప్రత్యేక పూజలు జరిగాయి. సానపురెడ్డి శివకోటిరెడ్డి ఆయన సతీమణి రమాదేవి కుమారులు నందకృష్ణారెడ్డి కుమార్ కుమార్తె జనని, అన్నదానానికి సహకరించారు. ఈ సందర్భంగా సానపరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ పాలకొండ రాయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదానం చేశామన్నారు. ఆలయ ఈవవో శ్రీధర్, ఆలయ సిబ్బంది తమకు సహకరించారని తెలిపారు.

## లోక్‌అదాలత్‌లో 563 కేసులకు శాశ్వత పరిష్కారం



నందలూరు, సెప్టెంబరు 9 ప్రభాతవార్త

నందలూరు మండల పరిధిలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణంలో మండల లీగల్‌సర్వీసెస్ కమిటీ ఛైర్మన్, జూనియర్ న్యాయమూర్తి కె.లత ఆధ్వర్యంలో జాతీయ లోక్‌అదాలత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ లోక్‌అదాలత్ ద్వారా రాజీ అయిన 563 కేసులకు శాశ్వత పరిష్కారం లభించిందని తెలియజేశారు. సివిల్ కేసుల్లో 13,13,449 రూపాయలు, క్రిమినల్ కేసుల్లో 28,61,100 రూపాయలు ఫిర్యాదుదారులకు అందజేయడం జరిగిందని తెలియజేశారు. ఇతర క్రిమినల్ కేసుల్లో 63,650 రూపాయలు గవర్నమెంట్ ఖాతాకు జమ చేయడం జరిగిందన్నారు. మొత్తం 42,38,199 రూపాయలు పరిష్కారం చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిపి న్యాయవాదులు, కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తుగా చిట్వేలిలో బత్యాల అరెస్ట్

### టిడిపి, జనసైనికుల ధర్నా

చిట్వేలి, సెప్టెంబరు 9 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు వ్యతిరేకంగా తెలుగు తమ్ముళ్లకు మద్దతుగా జనసైనికులు జతకట్టారు. కాగా నిరసనలు నిరోధించే క్రమంలో ముందస్తు జాగ్రత్తగా రాష్ట్ర తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు రాజంపేట టిడిపి ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్‌రాయుడును శనివారం ఉదయం అరెస్ట్ చేసి చిట్వేలి పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న మండల టిడిపి, జనసేన నాయకులు రోడ్డుపై బైఠాయించి చంద్రబాబు అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ బత్యాలకు మద్దతుగా నిరసన తెలిపారు. 40 ఏళ్ల తన రాజకీయ చరిత్రలో మచ్చలేని తమ నాయకుడు చంద్రబాబుని కక్ష్యసాధింపు చర్యలో భాగంగా అరెస్ట్ చేశారని, ఇవి ఎంతోకాలం కొనసాగవని, ప్రజలు ఎన్నికల్లో వైసిపికి బుద్ధి చెప్పి గద్దె దించుతారని బత్యాల వాపోయారు. తదుపరి సొంత పూచీతో బత్యాలను విడుదల చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ సుభాష్‌చంద్రబోస్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లారీ సుబ్బరాయుడు, ఎంపిటిసి నాగార్జున, సర్పంచ్ నరసింహా, కాకర్ల నాగార్జున, మాజీ ఎంపిటిసి శివప్రసాద్, కొనిశెట్టి సుబ్బరాయుడు, మాదాసు నరసింహా, పగడాల శివ, రంగయ్య, టిడిపి, జనసేన కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయుడు సుబ్బరాజా మృతి

బద్వేలు అర్బన్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:

బద్వేలు మున్సిపాలిటీ పరిదిలోని మైదుకూరు రోడ్డులో నివాసం ఉండే ఎంసీ ఫర్నీచర్, రిటైర్డ్ ఎల్ఎస్ఎల్ ఉపాధ్యాయుడు మదళ్లపల్లె చిన్న సుబ్బరాజా శనివారం మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే.. చిన్నసుబ్బరాజా గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యానికి గురయ్యారు. వెంటనే హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. బాగా కోలుకొని ఆరోగ్యంగా తిరిగి వస్తారని అనుకున్న సమయానికి శనివారం ఒక్క సారిగా స్ట్రోక్ వచ్చి మృత్యువాత పడడంతో వారి కుటుంబం కన్నీరుమున్నీరుగా విలపించారు. మదల్లపల్లె చిన్న సుబ్బరాజాకు భార్యతో పాటు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఎంతో మంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసిన సుబ్బరాజా మృతి పలువురిని కలవరపరిచింది. విషయం తెలుసుకున్న పలువురు ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు అపార్ట్‌మెంట్ వాసులు కె.ప్రసాద్, తుమ్మలపెంట సురేష్‌బాబు, మాలేపాటి సునీల్‌కుమార్ అడ్వకేట్ పత్తి నాగేంద్రప్రసాద్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పీవీఎన్ ప్రసాద్, పబ్బుతి హజరత్, బోయలకుంట్ల ఖాజా వల్లీ, మురళీతో పాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు వారి కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.